## బాబాసాహెబ్ భారత రత్న, ప్రపంచ జ్ఞాని



3లో

PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

## అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 245 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 30 ఆగస్టు 2026


# నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే ఆందోళన

## - తక్షణ సాయం అందించాలని మోడీకి లేఖ



**న్యూఢిల్లీ,ఆగస్టు29(పిసిడబ్ల్యూ న్యూస్):** నేపాల్‌లో సంభవించిన విధ్వంసకర వరదలపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఆయన లేఖ రాశారు. నేపాల్‌లో భారీ వరదల కారణంగా పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిందని ఖర్గే పేర్కొన్నారు. వరదల కారణంగా 500 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, దాదాపు 1,000 మందికి పైగా గల్లంతైనట్లు ఖర్గే తన లేఖలో తెలిపారు. వేలాది మంది ప్రజలు ఆహారం, మందులు, నివాసం, ఇతర అత్యవసర సదుపాయాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం నేపాల్ ప్రభుత్వంతో మిగతా2లో...



# 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

## - సర్క్యులర్ విడుదల చేసిన కార్యదర్శి

**హైదరాబాద్,ఆగస్టు29(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ శాసనసభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి ముహూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి అధికారిక సర్క్యులర్ జారీ చేశారు. సెప్టెంబర్ 7న ఉదయం 10 గంటల నుంచి సభలు ప్రారంభమవుతాయని పేర్కొంటూ అసెంబ్లీ అధికారులు శాసనసభ సభ్యులతో పాటు శాసన మండలి సభ్యులకు కూడా సమాచారాన్ని అందిస్తూ సర్క్యులర్‌ను పంపించారు. తెలంగాణలో వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు సెప్టెంబర్‌లోనే నిర్వహిస్తామని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మిగతా2లో...

# తెలంగాణ చెరువుల పునరుద్ధరణ అత్యావశ్యకం

- చిన్ననీటి పారుదల వ్యవస్థను బలోపేతం చేయాలి
- సిఎం రేవంత్ రెడ్డికి రైతు కమిషన్ నివేదిక



**హైదరాబాద్,ఆగస్టు29(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో చెరువుల పరిరక్షణ, చిన్న నీటిపారుదల వ్యవస్థ బలోపేతం దిశగా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ కీలక సూచనలు చేసింది. చిన్న నీటిపారుదల వ్యవస్థను ప్రత్యేకంగా పునరుద్ధరించడంతో పాటు నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే సాంకేతిక విభాగాలను ఏర్పాటు చేయాలని సూచించింది. చిన్న, పెద్ద నీటిపారుదల వనరులను సమన్వయం చేస్తూ కమాండ్ ఏరియా ఆధారిత నిర్వహణ వ్యవస్థను తీసుకురావాలని సిఫారసు చేసింది. చిన్న నీటిపారుదలపై రూపొందించిన నివేదికను కమిషన్ ప్రతినిధి బృందం శనివారం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి సమర్పించింది. ఈ సంద ర్భంగా రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, గంగాధర్, ఎం. భవానీరెడ్డి పాల్గొన్నారు. మిగతా2లో...

# ప్రధాని మరోమారు విదేశీ పర్యటన

## ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్‌లలో పర్యటించనున్న మోడీ



**న్యూఢిల్లీ,ఆగస్టు 29(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ మరో విదేశీ పర్యటనకు సిద్దం అయ్యారు. రెండు దేశాల విదేశీ పర్యటనకు బయలుదేరనున్నారు. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మిగతా2లో...

# నియోజకవర్గంలో పల్లెపల్లెకు కార్యక్రమం

- పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొన్నం
- గ్రామాల్లో సమస్యలపై నేరుగా తెలుసుకున్న మంత్రి
- అక్కడిక్కడే పలువురు అధికారులకు ఆదేశాలు



2లో



# ముఖ్యమంత్రిని పనిచేసుకోనివ్వాలి

కేబినేట్ పునర్వవ్యస్థీకరణతో కొత్తదనం తేవాలి
మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఆగస్టు29(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడని అన్నారు. మిగతా2లో...

# భవిష్యత్ పోరాటాలపై బిజెపి కసరత్తు

- 22ఎ భూములపై త్వరలోనే కార్యాచరణ
- పార్టీ నేతలతో బిజెపి చీఫ్ రామ్ సమీక్ష



2లో

# గోల్ఫ్ టూరిజం హబ్‌గా తెలంగాణ


● బ్యాండ్ అంబాసిడర్‌గా కపిల్ దేవ్ ● మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి



**హైదరాబాద్,ఆగస్టు29(పిసిడబ్ల్యూ న్యూస్):** పర్యాటకం, క్రీడల ప్రచారానికి కపిల్‌దేవ్ సేవలు వినియోగించు కుంటామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 12వ ఎడిషన్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. శామీర్‌పేట సమీపంలోని జవహర్‌నగర్‌లో 130 ఎకరాల్లో గోల్ఫ్ కోర్సు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గోల్ఫ్ క్రీడాకారులను ఆకర్షించేలా మౌలిక వసతులు అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జా తీయ పర్యాటక, క్రీడా రంగంలో ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా క్రీడలు, పర్యాటక రంగాలు రెండింటినీ మిళితం చేస్తూ తెలంగాణను 'గోల్ఫ్ టూరిజం హబ్'గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసింది. రాష్ట్ర పర్యాటక , మిగతా2లో...

# ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన బిఆర్ఎస్

## వడ్డీలకే సంపాదన అంతా ఖర్చు చేస్తున్నాం: మంత్రి పొంగులేటి



**సూర్యాపేట,ఆగస్టు29(పిసిడబ్ల్యూ న్యూస్):** ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసినా సంక్షేమం ఆగడంలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ధనిక రాష్ట్రం అంటూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక తాము ఎంతో యాతన పడుతున్నామని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలోని నూతన కల్, మద్దిరాల మండలాల్లో 15 గ్రామాల్లో సుమారు మూడు వేల ఎకరాలకు సంబంధించిన భూమి పట్టాలను అందజేస్తున్నామన్నారు. మిగతా2లో...



# ౯౨.౮౬ లక్షల ఓట్ల తొలగింపుపై సమగ్ర పరిశీలన

- సర్ ప్రక్రియ గడువును మరో నాలుగు వారాలు పొడిగించాలి
- కేంద్ర ఎన్నికల సంఘానికి సిఎం రేవంత్ రెడ్డి లేఖ

**హైదరాబాద్,ఆగస్టు29(పిసిడబ్ల్యూ న్యూస్):** ఓటర్ల జాబితా సవరణలో భాగంగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపుపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన మిగతా2లో...

# ప్రధాని మరోమారు విదేశీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో ప్రధాని మోదీ ఉజ్బెకిస్తాన్‌లో ద్వైపాక్షిక పర్యటన చేయనున్నారు. తాష్కెంట్‌లో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై కీలక చర్చలు జరగనున్నాయి. ఉజ్బెకిస్తాన్‌లో ప్రధాని మోదీకి ఇది నాలుగో పర్యటన కానుంది. ఈ పర్యటనలో భారత్, ఉజ్బెకిస్తాన్ వ్యూహాత్మక భాగస్వామ్యంతో పాటు.. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగాల్లో పరస్పర సహకారంపై ఇరు దేశాల నేతలు చర్చించనున్నారు. అలాగే డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య తదితర రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించే అంశాలపై కూడా చర్చలు జరగనున్నాయి. భారత్ 'విక్షిత్ భారత్ 2047' అభివృద్ధి దార్శనికతతో పాటు ఉజ్బెకిస్తాన్ 'ఉజ్బెకిస్తాన్-2030' అభివృద్ధి ప్రణాళికలపై కూడా ఇరు దేశాల మధ్య అభిప్రాయాల మార్పిడి జరగనుంది. భవిష్యత్‌లో ఆర్థిక, సాంకేతిక, మౌలిక వసతుల రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకునే అవకాశాలను పరిశీలించనున్నారు. తాష్కెంట్‌లో ప్రధాని మోదీ పలు ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. లాల్ బహదూర్ శాస్త్రి మెమోరియల్‌ను సందర్శించడంతో పాటు తాష్కెంట్ స్టేట్ యూనివర్శిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని కూడా సందర్శించనున్నారు. ఉజ్బెకిస్తాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు కిర్గిజ్ రిపబ్లిక్‌లో పర్యటించనున్నారు. కిర్గిజ్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ బిష్కెక్ కు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా 26వ షాం ఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొంటారు. 25వ వార్షికో త్సవం సందర్భంగా ఈ శిఖరాగ్ర సమావేశం జరగను ంది. 2017 నుంచి భారత్ అక్షలో పూర్తి సభ్యదేశ ంగా కొనసాగుతోంది. సమావేశంలో భద్రత, అనుసం ధానం, ప్రాంతీయ సహకారం, అభివృద్ధి అవకాశాలపై భారత ప్రాధాన్యతలను ప్రధాని మోదీ ప్రస్తావించ నున్నారు. సభ్యదేశాల నేతలతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. అలాగే కిర్గిజ్ రిపబ్లిక్‌లో జరిగే 6వ వరల్డ్ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవానికి కూడా ప్రధాని మోదీ హాజరుకానున్నారు. మధ్య ఆసియా సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే ఈ క్రీడలు ప్రాంతీయ సాంస్కృతిక సంబంధాలకు ప్రత్యేక ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి.

# భవిష్యత్ పోరాటాలపై బిజెపి కసరత్తు

**హైదరాబాద్,ఆగస్టు29(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో తమ పార్టీని బలోపేతం చేసే దిశగా బీజేపీ కసరత్తులు చేస్తోంది. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు తమ గొంతుకను వినిపిస్తోంది. ఈ మేరకు ఆ పార్టీ చీఫ్ రాంచందర్ రావు అధ్యక్షతన ఫీజు బకాయిల చెల్లింపు కోసం ఇటీవల దీక్ష నిర్వహి ంచిన విషయం తెలిసిందే. మరో రెండు పోరాటాలకు బీజేపీ నాయకులు సన్నద్ధమవుతున్నారు. 22-ఏలో చేర్చిన భూమి సంబంధించిన బాధితులకు అండగా నిలిచేందుకు వచ్చే నెల 5,6 తేదీల్లో టీబీజేపీ నేతలు మరో దీక్ష నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాంచందర్ రావు అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఈ భేటీలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు. 22-ఏ వ్యవహారంపై చేసే దీక్షపై సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్లు సమాచారం. దీక్షకు సంబంధించిన కార్యాచరణపై రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో పార్టీ బలాబలాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. పార్టీని బలోపేతం చేసే దిశలో భవిష్యత్తు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం అనంతరం బీజేపీ తదుపరి కార్యాచరణపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుంచి అసెంబ్లీ వరకు రైతుయాత్ర చేపట్టేందుకు పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ సిద్ధమవుతున్నారు.

# ౨౨.౮౬ లక్షల ఓట్ల తొలగింపుపై సమగ్ర పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

సమగ్ర పరిశీలన అవసరమని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై అభ్యంతరాలు,క్లెయిమ్‌ల గడువు పొడిగించాలని కోరుతూ.. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌కు సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. అక్టోబర్ 19తో గడువు ముగుస్తున్నందున మరో 4 వారాలు పెంచాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సమీప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేనందున గడువు పెంచాలని కోరారు. 'సర్'కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని తెలిపారు. ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయని, ఇళ్లు మారితే నోటీసు ఇవ్వకుండా ఓట్లు తొలగించవద్దని కోరారు. గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా ఓటర్ జాబితాను కనీసం రెండుసార్లు చదివి వినిపించాలన్నారు. నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు 4 వారాల గడువు ఇవ్వాలన్నారు. పట్టణాల్లో పోలింగ్ కేంద్రాల వారీగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని, మండలస్థాయి అధికారులు ఇచ్చే డాక్యుమెంట్‌నూ ఆమోదించాలని సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో అదనపు ఈఆర్‌వోలను నియమించాలని కోరారు. ఓటర్ల నుంచి క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించేందుకు ప్రస్తుతం ఉన్న గడువు సరిపోదని పేర్కొన్నారు. గడువును మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని కోరారు. వలస కూలీలు, రోజువారీ కూలీలు.. తమ ఓటు హక్కు వివరాలను పరిశీలించుకునేందుకు, అవసరమైన పత్రాలను సమర్పించేందుకు అదనపు సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నందున అదనపు సిబ్బంది అవసరమని సూచించారు. ఈ మూడు ప్రాంతాల్లో అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను నియమించాలని కోరారు. ప్రక్రియను వికేంద్రీకరించాలని సీఈసీకి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

పిల్లల చదువు కోసం, అవసరాల కోసం భూమిని అమ్ముకొనే అవకాశం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తన దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే పట్టాదార్ పాస్‌బుక్కులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. 'మీరు తలక్రిందులుగా తపస్సు చేసినా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది' అని మంత్రి స్పష్టం చేశారు. 63 వేల కోట్ల ఆడబిడ్డలకు సున్నా వడ్డీకి రుణాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు అందించామని తెలిపారు. సర్వే కోసం 70 రెవెన్యూ గ్రామాలను తీసుకున్నామని.. ఈ సర్వేతో దొంగ పట్టాలను గుర్తించవచ్చని చెప్పారు. రాబోయే సంవత్సరన్నర కాలంలో ప్రతి అంగుళం సర్వే చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు ఇస్తే ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ప్రతిపక్షాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# గోల్ఫ్ టూరిజం హబ్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ శివారు ప్రాంతమైన షామీర్‌పేట సమీపంలోని జవహర్‌నగర్‌లో దాదాపు 130 ఎకరాల విస్తీర్ణంలో ఒక భారీ గోల్ఫ్ కోర్సును నిర్మించనున్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే క్రీడాకారులను, పర్యాటకులను ఆకట్టుకునేలా దీనిని అంతర్జాతీయ ప్రమాణాలతో రూపకల్పన చేయనున్నారు. దీంతోపాటు, ప్రకృతి అందాలకు నిలయమైన నాగర్‌కర్నూల్ జిల్లాలోని సోమశిల వద్ద మరో ప్రపంచస్థాయి గోల్ఫ్ కోర్సును అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో ఈ రెండింటిని నిర్మించి, పర్యాటకులకు ఉన్నత స్థాయి వసతులను కల్పించనున్నారు. భారీ ప్రాజెక్టులతో పాటు తెలంగాణ పర్యాటక , క్రీడారంగాలను ప్రపంచస్థాయిలో ప్రచారం చేసేందుకు ప్రముఖ భారతీయ క్రికెట్ దిగ్గజం, గోల్ఫ్ క్రీడాభిమాని కపిల్ దేవ్ సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆయనకున్న ప్రపంచవ్యాప్త గుర్తింపు ద్వారా విదేశీ పర్యాటకులను, పెట్టుబడిదారులను తెలంగాణ వైపు ఆకర్షించడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశం. ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి కేవలం పర్యాటక ఆదాయం మాత్రమే కాకుండా, స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. విదేశీ పర్యాటకుల రాకతో హోటల్, రవాణా రంగాలకు కూడా మహర్దశ పడుతుంది. ప్రకృతి సౌందర్యం, ఆధునిక క్రీడా వసతుల మేళవింపుతో తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది.

# నియోజకవర్గంలో పల్లెపల్లెకు కార్యక్రమం

**సిద్దిపేట,ఆగస్టు29(పిసిడబ్ల్యూ న్యూస్):** పల్లె పల్లెకు పొన్నం అన్న,పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ప్రజల సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దండేపల్లికి నూతన గ్రామ పంచాయతీ భవనం, వీఓ భవనాలు, అంతర్గత సీసీ రోడ్లు, పలు ప్రధాన రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగింది. పెండింగ్‌లో ఉన్న కాలువ, మంచినీటి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ల్గ÷తులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని, నీటి సంరక్షణకు ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించడం జరిగింది. ÷-రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు యువత క్రీడల వైపు దృష్టి సారించేలా క్రీడా సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దండేపల్లిలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నాం.సమస్యలను స్వయంగా విని, అధికారులతో అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ప్రజా పాలన లక్ష్యం. దండేపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఇకపోతే సూరారం గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత.. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటానని అన్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో 'ప్లలె ప్లలెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసు కోవడం జరిగింది. ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ప్రజా పాలనలో సూరారం గ్రామానికి 26 ఇందిరమ్మ ఇళ్లు, 475 పెన్షన్లు, 665 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 158 కొత్త రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, కళ్యాణలక్ష్మి తదితర సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరడం జరిగింది. సూరారం ప్రజల విజ్ఞప్తి మేరకు హుజురాబాద్-హనుమకొండ మధ్య సూరారం మీదుగా ఆర్టీసీ బస్సు నడిపించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. సూరారం-పొలాడ్ పల్లి మధ్య బ్రిడ్జి, రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామంలో ఇప్పటికే సుమారు రూ.60 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. మిగిలిన పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తాం. ల్గ÷తులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని, ప్రజలు ఇంకుడు గుంతలు నిర్మించుకుని భూగర్భ జలాల పరి రక్షణకు సహకరించాలని సూచించడం జరిగింది. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు 1,200 స్టీల్ బ్యాంక్ కిట్లు అందించడం జరిగింది. యువత క్రీడల వైపు దృష్టి సారించేలా సూరారం గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నాం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా పక్రియ కొనసాగుతోంది. ఎలాంటి పైరవీలు అవ సరం లేదని స్పష్టం చేయడం జరిగింది. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా ఓటర్ల జాబి తా నుంచి తొలగిపోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది.

# నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

సమన్వయం చేసుకుని బాధితులకు అవసరమైన మానవతా, సహాయక చర్యలను అందించాలని ఖర్గే కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసి, బాధితులకు అవసరమైన ఆహారం, మందులు, నివాసం వంటి అత్యవసర సదుపాయాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వరదల కారణంగా నేపాల్‌లోని వివిధ ప్రాంతాల్లో భారతీయులు, భారతీయ మూలాలున్న వ్యక్తులు కూడా చిక్కుకుపోయారని ఖర్గే తెలిపారు. వారిని గుర్తించి సురక్షి తంగా భారత్‌కు తరలించేందుకు రెస్క్యూ, తరలింపు చర్యలను ముమ్మరం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం వేగంగా స్పందించి సహాయక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఖర్గే తన లేఖ ద్వారా స్పష్టం చేశారు. బాధిత ప్రజలకు మానవతా దృక్పథంతో అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించాలని కేంద్రాన్ని కోరారు.

# 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలోనే గత బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై సభలో విస్తృతంగా చర్చకు సిద్ధమని ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.

అంతేకాకుండా మాజీ సీఎం కేసీఆర్ కూడా అసెంబ్లీకి వచ్చి ఈ చర్చలో పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలను లోతుగా చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం మారిన రాజకీయ పరిణామాలు, రగులుతున్న సామాజిక అంశాల నేపథ్యంలో సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభమయ్యే ఈ అసెంబ్లీ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లోనే అత్యంత కీలకంగా మారనున్నాయి.

# తెలంగాణ చెరువుల పునరుద్ధరణ అత్యావశ్యకం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో నీటి భద్రత, వ్యవసాయ రంగ స్థిరీకరణ, గ్రామీణ జీవనోపా ధుల అభివృద్ధికి చెరువుల పునరుద్ధరణ అత్యంత అవసరమని కమిషన్ తన నివేదికలో పేర్కొంది. చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక చిన్న నీటిపారుదల చట్టాన్ని రూపొందించాలని సూచించింది. చెరువుల పూర్తి నీటి నిల్వ మట్టం సరిహద్దులను తక్షణమే గుర్తించి, ఆక్రమణలను తొలగించి శాశ్వతంగా పరిరక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. నీటిని మరింత సమర్థవంతంగా వినియోగించుకునేలా సాంకేతిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని, చిన్న చెరువులు, ఇతర చిన్న నీటి వనరులను పెద్ద నీటిపారుదల వ్యవస్థలతో అనుసంధానించే విధానాన్ని రూపొందించాలని కమిషన్ అభిప్రాయపడింది. ఈ సందర్భంగా గత రెండేళ్లలో కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు, వివిధ అంశాలపై ప్రభుత్వానికి అందించిన సూచనలను కమిషన్ బృందం ముఖ్యమంత్రికి వివరించింది. కమిషన్ పనితీరుపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో వ్యవసాయ రంగంలో పంటల మార్పిడిపై మరింత దృష్టి పెట్టాలని, ఉద్యానవన పంటల సాగును పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుల ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుపైనా కమిషన్ ప్రత్యేకంగా పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. చెరువుల పునరుద్ధరణతో పాటు వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే అంశాలపై కూడా కమిషన్ మరింత దృష్టి సారించాలని సీఎం సూచించారు.

# ముఖ్యమంత్రిని పనిచేసుకోనివ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రిని పని చేసుకోనివ్వాలని, ఆటంకాలు సృష్టించకూడదని చెప్పారు. కాంగ్రెస్ క్యాడర్‌లో అసంతృప్తి ఉందని.. కానీ, కాంగ్రెస్ పాలనపై సాధారణ ప్రజలు సంతృప్తికరంగానే ఉన్నారన్నారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన కీలక విషయాలపై స్పందించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే సీఎం రేవంత్ రెడ్డి కొత్త వాటిని అమలు చేస్తున్నారని గుత్తా సుఖేందర్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రివర్గంపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయ్యిందని, క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేస్తే కొత్తదనం వస్తుందన్నారు. తెలంగాణలో ఏ రాజకీయ పార్టీలోనూ క్రమశిక్షణ లేదని, కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు తగ్గించాలన్నారు. అదేవిధంగా పార్టీ లైన్ దాటిన వారిపై వేటు వేయకపోతే నష్టం జరుగుతుందన్నారు. పార్టీలో లీకేజీలను కంట్రోల్ చేయాలని, క్రమశిక్షణ ముఖ్యమని ఆయన చెప్పుకొచ్చారు. మరోవైపు, నాలుగు పంటలకూ రైతు భరోసా అందించాలని శాసన మండలి ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 22-ఏని రద్దు చేయాలని సూచించారు. ప్రజలకు ఉచిత పథకాలను తగ్గించాలని, నిజమైన లబ్దిదారులకే వాటిని అందించాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయొద్దని, వారికి న్యాయం చేయాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

# ఘనంగా మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు

- గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఘనంగా కార్యక్రమాలు..
- పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి



**హైదరాబాద్,ఆగస్టు29(పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత హాకీ దిగ్గజం, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను హైదరాబాద్‌లోని గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి, సోనిబాలదేవి, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్, క్రీడా శాఖ అధికారులు, హాకీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి మంత్రి వాకిటి శ్రీహరి, ఛైర్మన్ శివసేన రెడ్డి, సోనిబాలదేవి, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్, అధికారులు, క్రీడాకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం తెలంగాణ హాకీ లీగల్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. భారతీయ క్రీడాస్ఫూర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ అని కొనియాడారు. ధ్యాన్‌చంద్ తన అద్భుతమైన ఆటతీరు, క్రమశిక్షణ, ఏకాగ్రతతో భారత హాకీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. ఆయన జీవితం ప్రతి క్రీడాకారుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆటలపై మక్కువ, ఏకాగ్రత, క్రమశిక్షణ ఉంటే విజయాన్ని సాధించవచ్చని మంత్రి అన్నారు. ప్రస్తుత తరం యువత సోషల్ మీడియా రీల్స్‌పై కాకుండా తమ భవిష్యత్తు కోసం క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. రీల్స్ కోసం కాకుండా.. రియల్ లైఫ్ కోసం ఆటలు ఆడండని మంత్రి యువ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో తెలంగాణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో? తెలంగాణను క్రీడారంగంలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. క్రీడాకారులకు మెరుగైన మౌలిక వసతులు, శిక్షణ, ప్రోత్సాహం అందిస్తూ తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

# అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**• పూలెపెరియార్అంబేడ్కర్ ఆలోచన వేదిక డిమాండ్**




**బెల్లంపల్లి,ఆగస్టు29(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌పై, భారత రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ విషప్రచారం చేస్తున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పూలెపెరియార్అంబేడ్కర్ ఆలోచన వేదిక డిమాండ్ చేసింది. శనివారం బెల్లంపల్లి అంబేడ్కర్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. అంబేడ్కర్‌ను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం, ఆయనను కల్పిత నాయకుడిగా చిత్రీకరించే ప్రయత్నాలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అంబేడ్కర్ రచనలు, ఆలోచనలు, రాజ్యాంగ విలువలను వక్రీకరించి ప్రజల్లో తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. అంబేడ్కర్‌పై, భారత రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న హమరా ప్రసాద్, ఆయన వెనుక ఉన్న వ్యక్తులపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అంబేడ్కర్‌ను ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు గౌరవిస్తున్నాయని, ఆయన ఆలోచనలు సామాజిక న్యాయం, సమానత్వానికి మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్, ముఖ్య సలహాదారు వేల్పుల కనకయ్య, ఉపాధ్యక్షుడు దుబాసి రవి, ప్రచార కార్యదర్శులు చంద్రమౌళి, జంజర్ల రవిరాజ్, సంయుక్త కార్యదర్శి ఉంద్రాల రవి, మాజీ కౌన్సిలర్ ఎల్తూరు శంకర్, డాక్టర్ జంగం చరణ్, రాసకొండ ప్రసాద్, ఎల్లయ్య, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నూరి సమ్మయ్య, సుద్దాల నర్సయ్య, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ భారత రత్న, ప్రపంచ జ్ఞాని

**డా. బి ఆర్ అంబెడ్కర్ పై , భారత రాజ్యాంగంపై అనుచిత వాక్యాలు చేసే వాళ్ళు దేశ ద్రోహులే - పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక**



**బెల్లంపల్లి, ఆగస్టు29 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు బెల్లంపల్లి పట్టణంలోనిఅంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర (హమరా ) ప్రసాద్ అనే వ్యక్తి అతని వెనుకుండి నడిపిస్తున్న వ్యక్తులు అంబేద్కర్ పై, భారత రాజ్యాంగంపై అనుచిత వాక్యాలు చేస్తూ గతంలో అంబేద్కర్ బతికున్న రోజుల్లో మేము వుంటే కాల్చి పరేతుము అని , ఇప్పుడు అంబేద్కర్ ఒక కల్పిత నాయకుడు అంటు అసత్య ప్రచారం చేస్తూ అంబేద్కర్ పై కల్పిత పుస్తకాన్ని తేవడానికి ప్రయత్నాలు చేస్తున్నాడాని పూర్తిగా వ్యతిరేకిస్తూన్నామని అన్నారు. ప్రపంచ దేశాలలో అంబేద్కర్ గారిని గౌరవిస్తూ, పుట్టిన రోజును "ప్రపంచ జ్ఞాన దినోత్సవంగా " ప్రకటిస్తూ కోలంబో యూనివార్సిటీ. యునేస్కో కార్యాలయం ముందు అంబేద్కర్ విగ్రహాలు పెట్టి గౌరవిస్తే , మన దేశంలో ఇంకా సింబల్ ఆఫ్ క్యాస్ట్ గానే చూస్తున్న ఈ మనువాదులు. ఈ సందర్భంగా ప్రచార కార్యదర్శి చంద్రమౌళి , మాజీ కౌన్సిలర్ ఎల్తూరు శంకర్ మాట్లాడుతూ భారత దేశంలో అంబేద్కర్ పేరును భారత రాజ్యాంగాన్ని లేకుండా చేసే కుట్రలను ఖండిస్తూ అంబేద్కర్ కల్పిత నాయకుడంటూ విష ప్రచారం చేస్తున్న హమరా ప్రసాద్ ని తన వెనుకున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై ఎవరు అనుచిత వాక్యాలు చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2023 సంవత్సరంలో కూడా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి అరెస్టు కావడం జరిగిందని అన్నారు. అయినా బుద్ధి రాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్, ముఖ్య సలహాదారులు వేల్పుల కనకయ్య, ఉపాధ్యక్షులు దుబాసి రవి , , ప్రచార కార్యదర్శి జంజర్ల రవిరాజ్ , సంయుక్త కార్యదర్శి ఉంద్రాల రవి , సంఘ నాయకులు , రాసాకొండ ప్రసాద్ , జంగం డాక్టర్, చరణ్ , కన్నురి సమ్మయ్య, సుద్దాల నర్సయ్య, ప్రకాష్, ఉంద్రాళ్ల ఎల్లయ్య తెలంగాణ ఎరుకల ప్రజా సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

# వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలి

**రైతులకు శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. విశ్వతేజ సూచనలు**

**పురుగు మందుల వినియోగం తగ్గించి సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలి**



**జేడీ మల్లంపల్లి, ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల సాగులో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, ములుగు శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. విశ్వతేజ సూచించారు. మల్లంపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ, ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రైతులకు వివిధ పంటల్లో చేపట్టాల్సిన సాగు, సస్యరక్షణ చర్యలపై సమగ్ర అవగాహన కల్పించారు.

**వాతావరణ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి**

ప్రస్తుతం వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల ప్రభావం పంటలపై పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ విశ్వతేజ సూచించారు. ముఖ్యంగా వరి, పత్తి, మిరప, మొక్కజొన్నతో పాటు ఇతర పంటల్లో ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను మార్చుకోవాలని తెలిపారు. పంటలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పురుగులు, తెగుళ్ల ఉధృతిని ప్రారంభ దశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

**పురుగు మందుల వినియోగం తగ్గించాలి**

రైతులు అవసరం లేకుండా విచక్షణారహితంగా పురుగు మందులను వినియోగించవద్దని శాస్త్రవేత్త సూచించారు. అధికంగా రసాయన పురుగు మందులను ఉపయోగించడం వల్ల పెట్టుబడి భారం పెరగడంతో పాటు పర్యావరణానికి, మిత్ర పురుగులకు నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల సమగ్ర సస్యరక్షణ విధానాలను అవలంబించాలని సూచించారు. పురుగుల నియంత్రణకు వేప ఆధారిత ఉత్పత్తులు, జిగురు అట్టలు, లింగాకర్షక బుట్టలు వంటి పద్ధతులను వినియోగించాలని తెలిపారు. పంటలో పురుగు ఉనికిని గుర్తించిన తర్వాతే అవసరమైన చర్యలు చేపట్టాలని, ముందస్తుగా అధిక మోతాదులో రసాయన మందులు పిచికారీ చేయడం సరికాదని రైతులకు వివరించారు.

**తక్కువ నీటితో ఆరుతడి పంటలకు ప్రాధాన్యం**

ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు పంటల ఎంపికలో ముందుచూపుతో వ్యవహరించాలని డాక్టర్ విశ్వతేజ తెలిపారు. నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగు చేయడం సాధ్యం కాని రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలైన జొన్న, పెసర, బొబ్బెర తదితర పంటలను సాగు చేసుకోవచ్చని సూచించారు. నీటి లభ్యత, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. ఒకే పంటపై ఆధారపడకుండా పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని పేర్కొన్నారు.

**మొబైల్ యాప్ ద్వారా ఎరువుల బుకింగ్**

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ మల్లంపల్లి మండలంలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఎరువుల కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తమకు అవసరమైన ఎరువులను మొబైల్ యాప్ ద్వారా బుక్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు. రైతులు ఎరువులను అవసరానికి అనుగుణంగా మాత్రమే వినియోగించుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులు, ఏఈఓల సూచనలు పాటిస్తూ పంటలను సాగు చేయాలని కోరారు.

**రైతుల సందేహాలకు నివృత్తి**

కార్యక్రమంలో రైతులు పంటల సాగు, పురుగు మందుల వినియోగం, వాతావరణ మార్పుల ప్రభావం, ప్రత్యామ్నాయ పంటలు, ఎరువుల లభ్యత తదితర అంశాలపై శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులను ప్రశ్నించారు. రైతులు అడిగిన సందేహాలను డాక్టర్ ఆర్. విశ్వతేజతో పాటు అధికారులు నివృత్తి చేశారు.

**ఆత్మ ప్రతినిధులు, రైతుల పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్ కొంగరి పైడి, బిలావత్ మల్లిక, సభ్యులు జింక వేణు, ఎం.డి. అంకుష్, సాన్‌రెడ్డి దిలీప్, చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ జ్యోతి రాణి తదితరులు పాల్గొన్నారు. అలాగే రైతులు జగ్గరం ఓకే, గొర్రె మహేందర్, మల్లారెడ్డి, కిరణ్, అరుణ్, సంతోష్ తదితరులు పాల్గొని పంటల సాగుపై నిపుణుల నుంచి పలు సూచనలు, సలహాలు తీసుకున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ సాగు చేస్తే పెట్టుబడి వ్యయం తగ్గించుకోవడంతో పాటు పంట దిగుబడులను కాపాడుకునే అవకాశం ఉంటుందని కార్యక్రమంలో సూచించారు.

# బోనాల జాతరకు ముస్తాబైన పోచమ్మ తల్లి ఆలయం

**• భక్తులకు ఇబ్బందులు లేకుండా పారిశుద్ధ్యం, లైటింగ్, తాగునీటి ఏర్పాట్లు**





**పరకాల, ఆగస్టు29 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రావణమాసంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బోనాల జాతర మహోత్సవానికి పరకాల పట్టణంలోని 03వ వార్డులో గల పోచమ్మ తల్లి దేవాలయం ముస్తాబైంది. బోనాల సందర్భంగా పట్టణంలోని దాదాపు 30 వేల మంది భక్తులు ఆలయాన్ని దర్శించుకోనున్న నేపథ్యంలో స్థానిక 03వ వార్డు కౌన్సిలర్ పొరండ్ల మౌనిక-వేణు చొరవతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ సిబ్బందితో ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు. ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టడంతో పాటు లైటింగ్, తాగునీటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. శ్రావణమాసంలో ప్రతి సంవత్సరం పరకాల పట్టణ ప్రజలు 03వ వార్డులోని ఆలయాలను భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటారని తెలిపారు. వార్డులోని శ్రీ రాజరాజేశ్వర శంభులింగేశ్వర దేవాలయం, శ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయం, పోచమ్మ తల్లి దేవాలయం, మైసమ్మ తల్లి దేవాలయం, పురాతన బొడ్రాయి భక్తుల విశ్వాసానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. బోనాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.

# నోటీసుల ప్రక్రియను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**- నిబంధనల మేరకు పారదర్శకంగా చర్యలు చేపట్టాలని ఆదేశం**





**కల్లూరు, ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో నోటీసులకు సంబంధిం చి చేపడుతున్న ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణారెడ్డి పరిశీలించారు. సంబంధిత రికార్డులు, దరఖాస్తులు, ఇతర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నోటీసుల ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని సంబంధిత అధికారులు, సిబ్బందికి సూచించారు. ప్రజల నుంచి అందుతున్న వివరాలు, అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించి, నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని బీఎల్వోలకు కమిషనర్ ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధి నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# బెల్లంపల్లిలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**బెల్లంపల్లి ప్రతినిధి ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురులో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ధ్యాన్ చంద్ కి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అవును అంజయ్య మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులంతా క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని విద్యార్థిని విద్యార్థుల శరీరధారుఢ్యానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు ఉపయోగపడతాయని కావున విద్యార్థిని విద్యార్థులు ఖాళీ సమయంలో ఆటలకు ప్రాధాన్యత కల్పించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గా శ్రీ ఇన్చార్జ్ విధులు నిర్వహిస్తున్న కళాశాల చరిత్ర అధ్యాపకుడు మల్లెల చంద్రయ్య కి పుష్పగుచ్చాన్ని ఇవ్వడం జరిగింది. అలాగే చంద్రయ్య తన సబ్జెక్టుకు సంబంధించిన విధులు అంకిత భావంతో నిర్వహిస్తూనే కళాశాల అభివృద్ధి కోసం క్రీడాకారులను గుర్తిస్తూ జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేస్తున్న రని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ లెక్చరర్ కృష్ణవేణి మేడం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సోమయ్య, గురుపాదం, కరుణాకర్, లక్ష్మణ్, విమల్ , కుమార్ , సత్యయ్య, రాజేష్ , డాక్టర్ ఉపేందర్, ప్రవళిక, ఓ ఏ లక్ష్మణ్, నవీన్, మౌనిక, నరేష్, హబీబ్, సురేష్, అర్జున్ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఘట్టమ్మ ఆలయం వద్ద భక్తులపై వేధింపులు!

### భక్తుల విశ్వాసాన్ని ఆసరాగా చేసుకుని అడ్డగోలు వసూళ్లా..?

### కొబ్బరికాయకు రూ.50.. మేకలు, కోళ్ల కోతకు అదనపు రుసుములు

### ప్రశ్నించిన భక్తులపై దురుసు ప్రవర్తన.. దేవాదాయ శాఖ తక్షణమే స్పందించాలంటూ డిమాండ్

**ములుగు ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రసిద్ధ ఘట్టమ్మ ఆలయాన్ని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు అక్కడి పరిస్థితులు ఇబ్బందికరంగా మారుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. భక్తుల విశ్వాసాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడుతున్నారని, ప్రశ్నించిన భక్తులతో దురుసుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అందాల్సిన కనీస సౌకర్యాలు, పారదర్శక ధరల విధానం లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. **కొబ్బరికాయకు ఏకంగా రూ.50..** ఆలయానికి వచ్చే భక్తులు పూజా కార్యక్రమాల్లో భాగంగా కొబ్బరికాయలు కొనుగోలు చేస్తుండగా, ఒక్క కొబ్బరికాయను ఏకంగా రూ.50కు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణంగా లభించే వస్తువులకు సైతం అధిక ధరలు వసూలు చేస్తున్నారని భక్తులు వాపోతున్నారు. ఆలయ పరిసరాల్లో విక్రయించే పూజా సామగ్రికి ధరలను స్పష్టంగా ప్రదర్శించకపోవడంతో వ్యాపారులు చెప్పిన ధరకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అంటున్నారు. **మేకలు, కోళ్ల కోతకు అదనపు రుసుములా..?** ఆలయ పరిసరాల్లో మేకలు, కోళ్ల కోతలకు సంబంధించి కూడా అదనపు రుసుములు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే నిర్ణయించిన రుసుములు ఉంటే వాటిని స్పష్టంగా ప్రకటించాలని, అదనంగా వసూలు చేస్తున్నట్లయితే సంబంధిత అధికార యంత్రాంగం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. **ఫోన్‌పే సౌకర్యం లేక ఇబ్బందులు** ప్రస్తుత కాలంలో ప్రతి చోటా డిజిటల్ చెల్లింపులు అందుబాటులోకి వచ్చినప్పటికీ, ఆలయ పరిసరాల్లోని కొన్ని వ్యాపారుల వద్ద ఫోన్‌పే వంటి ఆన్‌లైన్ చెల్లింపు సౌకర్యం అందుబాటులో లేకపోవడంపై కూడా భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భక్తులకు పారదర్శకంగా చెల్లింపులు చేసే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. **ప్రశ్నిస్తే దురుసు సమాధానాలు..** అధిక ధరలు, అదనపు రుసుములపై ప్రశ్నించిన భక్తులతో కొందరు వ్యాపారులు అనాగరికంగా, దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు మరింత ఆందోళనకు కారణమవుతున్నాయి. ఆలయానికి భక్తులు ప్రశాంతంగా వచ్చి పూజలు చేసుకునే వాతావరణం ఉండాల్సిన చోట ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం సరికాదని భక్తులు అంటున్నారు. **దేవాదాయ శాఖ తక్షణమే స్పందించాలి** ఆలయ ప్రాంగణంలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమ వసూళు,, భక్తులపై దురుసు ప్రవర్తనపై దేవాదాయ శాఖ అధికారులు తక్షణమే విచారణ చేపట్టాలని స్థానికులు, భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత వ్యాపారులు,




సిబ్బందిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. భక్తుల నుంచి వసూలు చేస్తున్న ధరలు, రుసుముల విషయంలో పూర్తి పారదర్శకత ఉండాలని, ఎలాంటి అదనపు వసూళ్లకు తావులేకుండా అధికారులు పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. **ధరల పట్టిక ఏర్పాటు చేయాలి** ఆలయ పరిసరాల్లో విక్రయించే కొబ్బరికాయలు, పూజా సామగ్రి తదితర వస్తువుల అధికారిక ధరల పట్టికను భక్తులకు స్పష్టంగా కనిపించే ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అలాగే మేకలు, కోళ్ల కోతలకు వర్తించే రుసుములను కూడా బహిరంగంగా ప్రదర్శించాలని సూచిస్తున్నారు. ధరలు, రుసుముల విషయంలో భక్తులకు ఎలాంటి అనుమానం రాకుండా రశీదులు అందించే విధానాన్ని అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు. డిజిటల్ చెల్లింపులకు అవకాశం కల్పించడం ద్వారా లావాదేవీల్లో పారదర్శకత పెరుగుతుందని పేర్కొంటున్నారు. **నిరంతర పర్యవేక్షణ అవసరం** ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఆలయ పరిసరాల్లో నిరంతర పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించి భక్తుల నుంచి ఫిర్యాదులు స్వీకరించే విధానం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. భక్తులకు ఇబ్బందులు కలిగించే వ్యాపారులపై హెచ్చరికలతో సరిపెట్టకుండా, ఆరోపణలు విచారణలో నిజమని తేలితే వారి లైసెన్సులు రద్దు చేసేలా కఠిన నిబంధనలు అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. **భక్తుల విశ్వాసానికి భంగం కలగకూడదు** ఆలయం అంటే భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతత, విశ్వాసానికి ప్రతీక అని, అలాంటి పవిత్ర ప్రదేశంలో భక్తులను ఇబ్బందులకు గురిచేసే చర్యలు చోటుచేసుకోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. భక్తుల నుంచి వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. "భక్తుల విశ్వాసాన్ని వ్యాపార ప్రయోజనాలకు వాడుకోవద్దు.. ఆలయ పవిత్రత, భక్తుల గౌరవం కాపాడేలా అధికారులు చర్యలు తీసుకోవాలి" అంటూ భక్తులు, స్థానికులు దేవాదాయ శాఖకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ వెలుగులు

### ములుగు సర్కిల్ పరిధిలో 630 కేంద్రాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు

### చిన్నారుల భవిష్యత్తుకు మెరుగైన వసతులే లక్ష్యం

### విద్య, ఆరోగ్యం, పోషణ కార్యక్రమాలకు విద్యుత్ సౌకర్యం ఎంతో కీలకం: ఎస్ఈ బి. బిక్షపతి

**ములుగు ఆగస్టు 29(పిసిడబ్ల్యూ న్యూస్):** చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణంతో పాటు మౌలిక వసతులు కల్పించేందుకు ఎన్పీడీసీఎల్ ప్రత్యేక చర్యలు చేపడుతోందని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేక చిన్నారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి సర్కిల్ పరిధిలోని 630 అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు అందించినట్లు వెల్లడించారు. **630 కేంద్రాలకు ఉచిత కనెక్షన్లు** ములుగు సర్కిల్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంపై ఎన్పీడీసీఎల్ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా మొత్తం 630 కేంద్రాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందించినట్లు ఎస్ఈ బి. బిక్షపతి తెలిపారు. విద్యుత్ కనెక్షన్లు అందుబాటులోకి రావడంతో ఆయా కేంద్రాల్లో మౌలిక వసతుల వినియోగానికి మరింత అవకాశం ఏర్పడిందన్నారు. **ఫ్యాన్లు.. లైట్లు.. తాగునీటి మోటార్లు** విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి రావడంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు, ఇతర విద్యుత్ పరికరాలను వినియోగించుకునే అవకాశం ఏర్పడిందని ఎస్ఈ వివరించారు. ముఖ్యంగా వేసవి, వర్షాకాలంలో చిన్నారులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించేందుకు విద్యుత్ సౌకర్యం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. చిన్నారులు ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో కూర్చుని విద్య, ఆటలు, అభ్యసన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మెరుగైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. **పోషకాహారం.. పరిశుభ్రతకు మరింత వెసులుబాటు** అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం కేవలం లైట్లు, ఫ్యాన్లకే పరిమితం కాదని, చిన్నారులకు అందించే సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కూడా దోహదపడుతుందని ఎస్ఈ బిక్షపతి తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పోషకాహారం తయారీ, తాగునీటి సరఫరా, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు విద్యుత్ సౌకర్యం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణకు సంబంధించిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించేందుకు మౌలిక వసతులు ఎంతో అవసరమన్నారు. **చిన్నారుల భవిష్యత్తే లక్ష్యం** చిన్నారుల సంక్షేమం, విద్య, ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి అవసరమైన విద్యుత్ సౌకర్యం అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఈ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల ప్రాథమిక అభ్యసనానికి కీలక వేదికలని, అక్కడ వారికి సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, విద్యుత్ శాఖ చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలకు ఎన్పీడీసీఎల్ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. **విద్యుత్‌తో మరింత మెరుగైన సేవలు**




అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి రావడంతో చిన్నారులకు అందించే సేవల్లో మరింత నాణ్యత పెరగనుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు కేంద్రాల్లో జరిగే అభ్యసన, ఆటలు, పోషకాహారం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను సౌకర్యవంతంగా నిర్వహించేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. 630 అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు అందించడం ద్వారా చిన్నారుల విద్య, ఆరోగ్యం, సంక్షేమానికి మౌలిక వసతుల పరంగా మరో ముందడుగు పడిందని ఎస్ఈ బి. బిక్షపతి తెలిపారు.


# విద్యార్థినులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలి

### ప్రణాళికాబద్ధమైన బోధనతో ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలి

### విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు ప్రతినిధి ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థినుల్లో ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తూ భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదిగేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సూచించారు. ప్రణాళికాబద్ధమైన బోధన, నిరంతర పర్యవేక్షణతో విద్యార్థినులు విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. **గురుకుల పాఠశాల, కళాశాలలో ఆకస్మిక తనిఖీ** శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలోని పలు విభాగాలను పరిశీలించి విద్యార్థినులకు అందుతున్న విద్యా, వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. ముందుగా సంస్థలో ఏర్పాటు చేసిన నిఘా కెమెరాల పనితీరును పరిశీలించిన కలెక్టర్, అవి నిరంతరం సక్రమంగా పనిచేసేలా చూడాలని సూచించారు. అనంతరం విద్యార్థినులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు శాతాన్ని పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. **తరగతి గదుల్లో బోధన తీరుపై పరిశీలన** అనంతరం కలెక్టర్ తరగతి గదులను సందర్శించి ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న బోధనా విధానాన్ని పరిశీలించారు. విద్యార్థినులు పాఠ్యాంశాలను ఎంతవరకు అర్థం చేసుకుంటున్నారో తెలుసుకునేందుకు వారితో మాట్లాడారు. విద్యార్థినుల్లో చదువుపై ఆసక్తిని పెంచే విధంగా బోధన కొనసాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థినుల విద్యా ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, చదువులో వెనుకబడుతున్న వారిని గుర్తించి వారికి ప్రత్యేక శ్రద్ధ, అదనపు బోధన అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థిని తన సామర్థ్యాన్ని గుర్తించి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకునేలా ప్రోత్సహించాలన్నారు. **యూనిట్ పరీక్షల నిర్వహణపై ఆరా** జూనియర్ కళాశాల విద్యార్థినులకు నిర్వహిస్తున్న యూనిట్ పరీక్షలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తీరును, విద్యార్థినుల హాజరును పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పరీక్షలు కేవలం మార్కుల కోసం కాకుండా విద్యార్థినుల విద్యా సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ఉపయోగపడేలా నిర్వహించాలని సూచించారు. పరీక్షల్లో విద్యార్థినుల ప్రగతిని విశ్లేషించి, అవసరమైన చోట బోధనా పద్ధతుల్లో మార్పులు చేయాలని తెలిపారు. **నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి** విద్యార్థినుల ఆరోగ్యంపై కూడా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. విద్యార్థినులకు నిర్ణీత ఆహార పట్టిక ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని అధికారులను ఆదేశించారు. శనివారం మెనూ ప్రకారం విద్యార్థినులకు అందించాల్సిన భోజన పదార్థాలను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, ఆహారం తయారీలో నాణ్యత, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. విద్యార్థినుల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా నాణ్యతలో రాజీ పడకూడదని సూచించారు. వంటశాల





పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ఆహార పదార్థాల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. **విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యం** గురుకులంలో చదువుకుంటున్న విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని కలెక్టర్ తెలిపారు. వారి విద్య, ఆరోగ్యం, భద్రత విషయంలో అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థినులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులు, ఉపాధ్యాయుల దృష్టికి తీసుకువచ్చే విధంగా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థినుల భద్రతకు సంబంధించి ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. **సమయపాలన.. బాధ్యతతో విధులు** ఉపాధ్యాయులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. విద్యార్థినులకు ఆదర్శంగా నిలిచేలా ఉపాధ్యాయులు తమ బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. పాఠశాల, కళాశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి విద్యతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా ప్రోత్సహించాలని సూచించారు. **విద్యార్థినుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం** విద్యార్థినులు కేవలం పాఠ్యాంశాల్లోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించేలా అవకాశాలు కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థినుల ప్రతిభను గుర్తించి వారికి సరైన మార్గ దర్శకత్వం అందిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే అవకా శం ఉంటుందని తెలిపారు. గురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థినులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన వసతి, పౌష్టికాహారం, సురక్షిత వాతావరణం కల్పించడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వాతి, రికార్డు అసిస్టెంట్ రాజు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# బుటారం పాఠశాల అభివృద్ధికి సహకరిస్తా.. గేటు ఏర్పాటు చేస్తా...

- ప్రాథమిక పాఠశాలను సందర్శించిన సర్పంచ్ శ్రీలత, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు
- విద్యార్థులతో ముచ్చటించి సమస్యలు తెలుసుకున్న ప్రజాప్రతినిధులు





ఏటూరునాగారం,ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్): ఏటూరునాగారం మండలంలోని బుటారం ప్రాథమిక పాఠశాలను శనివారం సర్పంచ్ శ్రీలత, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సందర్శించారు. పాఠశాలకు చేరుకున్న ప్రజా ప్రతినిధులకు ఉపాధ్యాయులు, విద్యార్థులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించిన వారు వారి విద్యాభ్యాసం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. **పాఠశాలకు గేటు ఏర్పాటు చేస్తా** పాఠశాలకు గేటు లేకపోవడంతో విద్యార్థుల భద్రతకు ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సర్పంచ్ శ్రీలత పాఠశాలకు అవసరమైన గేటును ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. పాఠశాల సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కారానికి చొరవ చూపడంపై ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలను సందర్శించి సమస్యలను తెలుసుకున్న ప్రజాప్రతినిధులకు ఉపాధ్యాయుడు ముత్తయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్వతాలు ఎల్లయ్య, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమానికి ఈత మొక్కలు

- ఏటూరునాగారంలో వన మహోత్సవం.. పెద్ద ఎత్తున ఈత మొక్కల నాటకం





ఏటూరునాగారం, ఆగస్టు 29 (పీసీడబ్ల్యూ న్యూస్): గీత కార్మికుల ఆర్థికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో అటవీ శాఖ, డీఆర్డీఏ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భవిష్యత్‌లో గీత కార్మికులకు జీవనోపాధికి ఉపయోగపడేలా పెద్ద సంఖ్యలో ఈత మొక్కలను నాటారు. కార్యక్రమానికి సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు ముఖ్య అతిథులుగా హాజరై అటవీ శాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈత చెట్లు పెరిగి పెద్దవైన తర్వాత గీత కార్మికులకు కల్లు గీత ద్వారా జీవనోపాధికి ఆర్థికంగా ఉపయోగపడతాయని తెలిపారు. గౌడ కులవృత్తికి అవసరమైన ఈత చెట్లను విస్తృతంగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ కుటుంబాలకు భవిష్యత్‌లో ఉపాధి కల్పించేలా ఈ కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. మొక్కలు నాటడమే కాదు.. సంరక్షణే ముఖ్యం అని పేర్కొంటూ నాటిన మొక్కలకు నీరు అందించి, పశువుల నుంచి రక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాకులమర్రి ప్రదీప్‌రావు, ఎం.డి. వలీబాబా, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్‌గౌడ్, సప్పిడి రాంనర్సయ్య, తురం పద్మ, ఉపసర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, కార్యదర్శి జనార్ధన్, కన్నబోయిన రాజు యాదవ్ తదితరులతో పాటు గౌడ సంఘం నాయకులు, అటవీ శాఖ అధికారులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# డీఎం కృష్ణవేణి నాయక్‌కు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ శుభాకాంక్షలు




**ములుగు జిల్లా ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):**
జిల్లా నూతన కలెక్టరేట్ సముదాయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సివిల్ సప్లై కార్పొరేషన్ కార్యాలయాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల సంస్థ (సివిల్ సప్లై) డిస్ట్రిక్ట్ మేనేజర్ (డీఎం) కృష్ణవేణి నాయక్‌ను ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కార్యాలయం ప్రారంభంతో జిల్లాలో ధాన్యం సేకరణ, పౌరసరఫరాల సేవలు మరింత వేగవంతంగా, సమర్థవంతంగా అందుతాయని మిల్లర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో జిల్లాలోని రైస్ మిల్లర్లకు, పౌరసరఫరాల శాఖకు మధ్య ఉత్తమ సమన్వయం కొనసాగుతుందని, శాఖాపరమైన కార్యకలాపాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. గౌరవ డీఎంకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి సహోదరు రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్ తో పాటు అసోసియేషన్‌కు చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముగిసిన ములుగు ప్రీమియర్ లీగ్

- గట్టమ్మ వారియర్స్‌దే ఛాంపియన్ కిరీటం.. ఫైనల్లో మల్లూరు హేమాచల హైడ్రాస్‌పై 4 వికెట్ల తేడాతో విజయం
- 30 రోజుల పాటు 32 మ్యాచ్‌లతో అలరించిన క్రీడా సమరం
- గ్రామీణ క్రీడాకారులను జాతీయ స్థాయికి తీర్చిదిద్దడమే లక్ష్యం: జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కుంజ సూర్య




**ములుగు ప్రతినిధి ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** టీమ్ సూర్య సంస్థ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ములుగు ప్రీమియర్ లీగ్ (ఎంపీఎల్) క్రికెట్ పోటీలు శనివారం రాత్రి అట్టహాసంగా ముగిశాయి. 30 రోజుల పాటు పండుగ వాతావరణంలో సాగిన ఈ క్రీడా సమరంలో ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులతో కూడిన ఎనిమిది జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. గట్టమ్మ వారియర్స్, మల్లూరు హేమాచల హైడ్రాస్, మేడారం మావెరిక్స్, రామప్ప రాయల్స్, బొగత బ్లాస్టర్స్, లక్నవరం లెజెండ్స్, ఏటూరునాగారం ఎంపరర్స్, కన్నాయిగూడెం కింగ్స్ జట్లు పోటీలో పాల్గొని క్రీడాభిమానులను అలరించాయి. మొత్తం 32 మ్యాచ్‌లు నిర్వహించగా ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అధికారిక అంపైర్ల పర్యవేక్షణలో పోటీలు జరిగాయి. విద్యుద్దీపాల వెలుగులు, ప్రత్యక్ష ప్రసారం, ప్రత్యేక వ్యాఖ్యానం, సంగీతంతో మ్యాచ్‌లకు మరింత జోష్ వచ్చింది. ఫైనల్ మ్యాచ్ చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగింది. **గట్టమ్మ వారియర్స్‌దే విజయం** ఫైనల్‌లో మల్లూరు హేమాచల హైడ్రాస్‌తో తలపడిన గట్టమ్మ వారియర్స్ 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ప్రత్యర్థి నిర్దేశించిన లక్ష్యాన్ని సమర్థవంతంగా ఛేదించిన గట్టమ్మ వారియర్స్ ఛాంపియన్‌గా నిలిచి విజేత ట్రోఫీని కైవసం చేసుకుంది. మల్లూరు హేమాచల హైడ్రాస్ రన్నరప్‌గా నిలిచింది. **జాతీయ స్థాయికి క్రీడాకారులను తీర్చిదిద్దుతాం** అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవానికి ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కుంజ సూర్య ముఖ్య అతిథిగా హాజరై విజేతలు, రన్నరప్ జట్లకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కుంజ సూర్య మాట్లాడుతూ.. ములుగు జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన యువ క్రీడాకారులు ఉన్నారని, వారి ప్రతిభను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ములుగు నుంచి భవిష్యత్తులో రంజీ ట్రోఫీతో పాటు భారత జాతీయ క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులు ఎదగాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. క్రీడాకారులకు అవసరమైన శిక్షణ, మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహం అందించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. **పలువురు ప్రముఖుల హాజరు** ముగింపు వేడుకల్లో ములుగు జిల్లా ధాన్యం మిల్లుల సంఘం అధ్యక్షుడు బాదం ప్రవీణ్, పురపాలక సంఘ కౌన్సిలర్ నల్లెల భరత్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మారం సుమన్, మండల యువజన విభాగం అధ్యక్షుడు బండి మధు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజేతలకు అభినందనలు తెలిపారు.

# ఓటు హక్కును కాపాడుకోవాలి

- తప్పులుంటే బీఎల్ఓల నోటీసులకు బాధ్యతగా స్పందించాలి: పాలడుగు కృష్ణ ప్రసాద్
- కుటుంబంలోని ప్రతి ఓటును పరిశీలించుకోవాలి..
- అశ్రద్ధ చేస్తే ఇబ్బందులు తప్పవు



**ఖమ్మం,ప్రతినిధి ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియలో ప్రతి ఓటరు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పాలడుగు కృష్ణ ప్రసాద్ సూచించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు ఉన్నప్పటికీ.. పేరు, తండ్రి పేరు, భర్త పేరు తదితర వివరాల్లో తప్పులు ఉన్న ఓటర్లకు సంబంధిత బీఎల్ఓలు నోటీసులు అందజేస్తున్నారని తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్లక్ష్యం చేయకుండా,అందులో పేర్కొన్న వివరాలను పరిశీలించి అవసరమైన ఆధార పత్రాలను సమర్పించి సవరణలు చేయించుకోవాలని కోరారు. ఓటర్ల వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే సంబంధిత బీఎల్ఓలను సంప్రదించి, ఎన్నికల అధికారులు సూచించిన నిబంధనల ప్రకారం ప్రభుత్వ గుర్తింపు, ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని ఆయన అన్నారు. నిబంధనల ప్రకారం అంగీకరించే ఇతర ప్రభుత్వ పత్రాలను కూడా సమర్పించుకోవచ్చని తెలిపారు. విద్యావంతులు తమ వివరాల ధ్రువీకరణకు అందుబాటులో ఉంటే పదో తరగతి మార్కుల మెమో, పాస్‌పోర్ట్ తదితర పత్రాలను సమర్పించుకోవచ్చని పేర్కొన్నారు. ఒక్కరి ఓటు వివరాలకే పరిమితం కాకుండా ప్రతి కుటుంబం తమ కుటుంబ సభ్యులందరి ఓటరు వివరాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పేరు, వయస్సు, తండ్రి లేదా భర్త పేరు, ఇతర వివరాల్లో తప్పులు ఉంటే వెంటనే సంబంధిత బీఎల్ఓలను సంప్రదించి సవరణ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. బీఎల్ఓలు నోటీసులు అందించిన తర్వాత కూడా వాటిని పట్టించుకోకుండా కొంతమంది ఓటర్లు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇది సరికాదని ఆయన అన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన హక్కు అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరుపై ఉందని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో పేరు ఉన్నంత మాత్రాన సరిపోదని, తమ పేరు, చిరునామా, కుటుంబ సంబంధిత వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని కూడా ప్రతి ఒక్కరూ నిర్ధారించుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితాకు అత్యంత ప్రాధాన్యత ఉందని, అందువల్ల ఖమ్మం జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించుకోవాలని పాలడుగు కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలపై బీజేపీ నిరసన.....

- సీఎం దిష్టిబొమ్మ దహనం..
- అడ్డుకున్న పోలీసులు...
- తీవ్ర ఉద్రిక్తత.. బిజెపి నేతల అరెస్ట్...
- ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసే వరకు రేవంత్ రెడ్డి సర్కార్ ను విడిచి పెట్టం...
- సమస్య పరిష్కారమయ్యే వరకు విద్యార్థులకు అండగా నిలుస్తాం..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం..





**కరీంనగర్ టౌన్ ఆగస్టు 29(పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థుల ఫీజు బకాయిల సమస్యపై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం కరీంనగర్ గీతా భవన్ చౌరస్తా వద్ద తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం నేతృత్వంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేయడానికి బీజేపీ నేతలు ప్రయత్నించగా, అక్కడికి భారీగా చేరుకున్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, బిజెపి నేతలకు మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. పోలీసుల వలయాలను దాటుకుని ముందుకు వెళ్లిన బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశంతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల చేయాలని, విద్యార్థుల భవితతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని మార్చుకోవాలన్నారు. సమస్య పరిష్కారమయ్యే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విడిచి పెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు. విద్యార్థులకు బిజెపి అండగా ఉంటుందని , బకాయిలు విడుదల చేసే వరకు పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లు మాడ వెంకట్ రెడ్డి , తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గుగ్రాల వెంకట్ రెడ్డి ,ఎర్రబెల్లి సంపత్ రావు ,భింగి వేణు, గుజ్జ శ్రీనివాస్ రావు , కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు. అధికార ప్రతినిధిలు బొంతల కల్యాణ్ చంద్ర ఊగులే సుధాకర్ , దుర్శెట్టి సంపత్ యువ మోర్చ అధ్యక్షులు సంగ నరేష్ ఓబీసీ మోర్చ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఎస్టి మోర్చ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ , కనుమల్ల గణపతి ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి అడిచెర్ల రాజు మండల , బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేడ్ల ప్రవీణ్ రెడ్డీ అధ్యక్షులు మడిశెట్టి సంతోష్, మల్లేశం చింతం శ్రీనివాస్ పర్శరాములు. కోలిపాక రాజు తణుకు సాయికృష్ణ , జాడి బాలరెడ్డి,బండారి గాయత్రి,పాదశీ శివరాజ్, కొలకని రాజు, అవుధూర్తి శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు దండు కొమురయ్య, ముత్యాల జగన్ రెడ్డి గాజుల స్వప్న ,మామిడి చైతన్య, ఎలుకపల్లి రమేష్, బిజిలి సారయ్య ,నక్కా ప్రమోద్ ,గంగిశెట్టి రాజు, జీడి మల్లేష్, కోలా అశోక్ కచకయల రాజు, బోయిన శ్రీనివాస్, విమల్, వినీత్ పాల్గొన్నారు.

# యువ క్రికెటర్లకు కార్పొరేట్ సంస్థలు అండగా నిలవాలి

**బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సభ్యుడు వి. చాముండేశ్వరినాథ్**


**టీజీ20 విజేత 'హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్' జట్టుకు ఘన సన్మానం**




**హైదరాబాద్, ఆగస్టు 29(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలోని యువ క్రికెటర్లకు ఆర్థిక భరోసా, కెరీర్ భద్రత కల్పించడంతో పాటు గ్రామీణ స్థాయిలో మౌలిక వసతుల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు తోడ్పాటునందించాలని బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఆంధ్రా రంజీ కెప్టెన్ వి. చాముండేశ్వరినాథ్ పిలుపునిచ్చారు. బీసీసీఐ సహకారంతో నిర్వహించిన 'టీజీ 2026' క్రికెట్ టోర్నమెంట్‌లో ఛాంపియన్‌గా నిలిచిన 'హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్' జట్టుకు నగరంలోని తాజ్ డెక్కన్ హోటల్‌లో ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 11 మ్యాచ్‌లకు గాను 10 విజయాలు సాధించి టైటిల్ గెలుచుకున్న హైదరాబాద్ జట్టును, వారి టైటిల్ స్పాన్సర్ 'ట్రూజన్ సోలార్' సంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వి. చాముండేశ్వరినాథ్ మాట్లాడుతూ, యువ క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించడంలో ట్రూజన్ సోలార్ కృషి ప్రశంసనీయమన్నారు.

ప్రముఖ క్రికెటర్లు సచిన్ టెండూల్కర్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ వంటి దిగ్గజాలు ఈ సంస్థలో పెట్టుబడిదారులుగా ఉన్నారని తెలిపారు. హైదరాబాద్ జట్టుకు మరో మూడేళ్ల పాటు స్పాన్సర్‌షిప్ కొనసాగించడంతో పాటు, భవిష్యత్తులో ఇతర క్రీడలకూ సంస్థ విస్తరించనుందని వెల్లడించారు. **ప్రతిభావంతులకు అండగా ఉంటాం: ట్రూజన్ సోలార్ ఎండీ** ట్రూజన్ సోలార్ మేనేజింగ్ డైరెక్టర్ చారుగుండ్ల భవాని సురేష్ మాట్లాడుతూ.. "మీరు ఆడారు.. గెలిచారు.. ఛాంపియన్లుగా నిలిచారు" అంటూ ఆటగాళ్లను కొనియాడారు. తెలుగు రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంతాల క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి అవసరమైన ఆర్థిక, మౌలిక సహాయాన్ని అందించేందుకు తమ సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రూజన్ సోలార్ సీఈఓ జక్కుల శ్రీనివాస్, హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్ కెప్టెన్ అభిజిత్ రెడ్డి, వైస్ కెప్టెన్ అజయ్ దేవ్ గౌడ్, జట్టు సభ్యులు మరియు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



**ములుగు జిల్లా ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన చారిత్రాత్మక పాలంపేట రామప్ప దేవాలయాన్ని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ (జీఎం) సంజయ్ కుమార్ శ్రీవాస్తవ దంపతులు, సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) డాక్టర్ గోపాలకృష్ణన్‌తో కలిసి శనివారం మర్యాదపూర్వకంగా సందర్శించారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న రైల్వే ఉన్నతాధికారులకు ఆలయ ఈఓ ఇమ్మడి భాస్కర్, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అధికారులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ఆలయ విశిష్టతను అధికారులకు వివరించారు. కాకతీయుల శిల్పకళానైపుణ్యం, నీటిపై తేలియాడే ఇటుకల సాంకేతికత, శాండ్ బాక్స్ టెక్నాలజీ మరియు ఏకశిలా నంది కాంప్లెక్స్ నిర్మాణ శైలిని చూసి జీఎం దంపతులు, డీఆర్ఎం తీవ్ర మంత్రముగ్ధులయ్యారు. కాకతీయ శిల్పుల అద్భుత సృష్టికి ఇది నిదర్శనమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, టూరిస్ట్ పోలీసు సిబ్బందితో పాటు స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# 34 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

**• వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలి: ధనుంజయ నాయుడు**



**హైదరాబాద్ ఆగస్టు 29(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న సుమారు 34 వేల ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ముఖ్యమంత్రిని కోరారు. శనివారం హిమాయత్‌నగర్‌లోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల కొరత కారణంగా సుమారు 14 వేల పాఠశాలల్లో ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ వంటి కీలక సబ్జెక్టుల బోధనపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. దీంతో విద్యార్థులు ప్రాథమిక విషయ పరిజ్ఞానంలో వెనుకబడే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిడెడ్ పాఠశాలల్లో సుమారు 5,900, గురుకుల పాఠశాలల్లో 9,000, ఆదర్శ పాఠశాలల్లో 3,000, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో 1,500 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ధనుంజయ నాయుడు తెలిపారు. గెస్ట్, పార్ట్‌టైమ్ టీచర్లతో విద్యా వ్యవస్థను నెట్టుకురావడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. భవిష్యత్తులో నీట్, ఇంజినీరింగ్, మెడికల్ తదితర జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో విద్యార్థులు ఇతర రాష్ట్రాల విద్యార్థులతో సమర్థంగా పోటీ పడేందుకు ఉపాధ్యాయ పోస్టుల భర్తీ అత్యవసరమని పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తామని, భావి భారత పౌరులను తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో, ఆచరణలోనూ అదే విధానాన్ని కొనసాగించాలని ధనుంజయ నాయుడు కోరారు. ఖాళీగా ఉన్న అన్ని టీచర్ పోస్టులకు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేసి, పారదర్శకంగా నియామకాలు చేపట్టి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలి

**ముస్లిం సమాజానికి మౌలాన సయ్యద్ షా ఖాసీం అష్రఫ్ ఉల్ జిలాని పిలుపు**

**రాజీవ్ చౌక్‌లో సున్నీ మర్కజీ మీలాద్ కమిటీ ఆధ్యాత్మిక సదస్సు విజయవంతం**





**కరీంనగర్, ఆగస్టు 29(పిసిడబ్ల్యూ న్యూస్):** మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవజాతికి అనుసరణీయమని, ప్రవక్త సూచించిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని మౌలన సయ్యద్ షా ఖాసీం అష్రఫ్ అశ్రఫీ ఉల్ జీలాని కాచౌచ షరీఫ్, ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. నగరంలోని రాజీవ్ చౌక్ లో సున్నీ మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి అధ్యక్షతన జరిగిన ఈద్ మీలాదున్నబీ ఆధ్యాత్మిక సదస్సు విజయవంతమైంది. మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా రబీవుల్ అవ్వల్ మాసం సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక బహిరంగ సభలో మాట్లాడుతూ.. మౌలాన సయ్యద్ షా ఖాసీం అష్రఫ్ ఉల్ జిలాని మాట్లాడుతూ వారసత్వంగా మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్తు తరాలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతి ముస్లింపై ఉన్నదని చెప్పారు. నేటి కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ యుగంలో యువత, విద్యార్థులు పెడదారిన పట్టకుండా, చెడు వ్యసనాల బారిన పడకుండా మహమ్మద్ ప్రవక్త జీవిత సూత్రాలు చెప్పారని, వాటిని కుల, మతాలకు అతీతంగా తెలియజేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందన్నారు. ఈ ఆధ్యాత్మిక సదస్సుకు దాదాపు 1000కి పైచిలుకు ముస్లింలు హాజరై విజయవంతం చేశారు. సదస్సుకు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి హాఫీజ్ యూసుఫ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కరీం జాహిద్, జామియా మస్జిద్ అధ్యక్షుడు సయ్యద్ షా యూసఫోద్దీన్ ఖాద్రి రియాజ్, మౌలానా ఖయ్యుం జియాయి, మౌలానా అబుల్ కలాం మిస్బాహి, అయ్యుబ్ ఖాన్, హబీబ్ ఖాద్రి, అబ్బాస్, యూసుఫ్ బేగ్, సయ్యద్ మునీరుద్దీన్ ఖాద్రి, సలావుద్దీన్, ఉమర్ ఖాద్రి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి హాజరు

**• కల సాకారమైన వేళ పేద కుటుంబాల ఆనందం అనిర్వచనీయం**










**ఇల్లంతకుంట ఆగస్టు 29(పిసిడబ్ల్యూ న్యూస్):** సొంతింటి కల సాకారమవుతున్న వేళ పేద కుటుంబాల కళ్లల్లో కనిపించే ఆనందాన్ని చూడటం ద్వారా పొందిన అనుభూతి అనిర్వచనీయమని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్న 40 మంది లబ్ధిదారులు శనివారం నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇల్లంతకుంటలో 40 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ సొంత ఇళ్లలోకి అడుగుపెట్టడం, ఆ ఆనందోత్సవాల్లో తాను భాగస్వామి కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూసిన పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి వారి కలను సాకారం చేస్తోందని తెలిపారు. గృహప్రవేశాల సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యుల కళ్లల్లో కనిపించిన ఆనందం తనను ఎంతో సంతోషానికి గురిచేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించి, వారి జీవితాల్లో భద్రత, ఆత్మగౌరవం, ఆనందం నింపడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని అన్నారు. ఈ సంతోషాన్ని, ఈ ఆత్మగౌరవాన్ని పేద ప్రజలకు ఇవ్వాలనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోరుకుంటోందని ఆయన చెప్పారు. ఇది కేవలం ఇల్లు కాదు, ఒక భరోసా అని, ఇందిరమ్మ ఇళ్లు పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదల ఇళ్ల కలను కల్లలుగా మిగిల్చిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇల్లు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకున్న కుటుంబాలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త ఇళ్లలోకి అడుగుపెట్టిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని ఎమ్మెల్యేతో పంచుకున్నారు. తమకు సొంతింటి కల నెరవేరేందుకు సహకరించిన ప్రభుత్వానికి, అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. గృహప్రవేశ కార్యక్రమాలు కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికుల సందడితో ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శశికళ, తహసీల్దార్ సురేష్, హౌసింగ్ డీఈ సాజిద్ ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు, ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ఊట్కూరి వెంకటరమణారెడ్డి, రేపాక, రామోజీపేట, వల్లంపట్ల, వెంకట్రావుపల్లి సర్పంచులు కాత మల్లేశం, చొప్పరి భూమయ్య, నేరెళ్ల విజయ్ గౌడ్, చల్ల నవీన్ రెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకటి, ఎలగందుల ప్రసాద్, తిరుపతి, తూముకుంట రాజేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డితోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **నోటు బుక్కుల పంపిణీ** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విద్యార్థులకు నోటు బుక్కులు పంపిణీ చేశారు. అనంతరం అంగన్ వాడీ కేంద్రం భవనాన్ని ఆయన ప్రారంభించారు.

**వల్లంపట్లలో...** ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగోత్రి మహిళా సంఘం (వీవో) భవనాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవన ప్రారంభోత్సవం జరుపుకోవడం ముదావహమని పేర్కొంటూ స్థల ధాత కట్ట సౌమ్య-శ్రీకాంత్ రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. మండల ఎంపీడీవో శశికళ, తహసీల్దార్ సురేష్, , వల్లంపట్ల గ్రామ సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆల శ్రీనివాస్ రెడ్డి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కట్ట సౌమ్య, పార్టీ నాయకులు ఎల్కా అనిల్ కుమార్, నరేందర్, ఎలగందుల ప్రసాద్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా కరీంనగర్ నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం

**అజెండాలోని అన్ని అంశాలకు సభ ఆమోదం**

**నగర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకు మేయర్ కొలగాని శ్రీనివాస్**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మార్గదర్శకత్వం, సహకారంతో అభివృద్ధికి ప్రాధాన్యం**






**కరీంనగర్ టౌన్ ఆగస్టు 29(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం శనివారం ప్రశాంతమైన, సుహృద్భావ వాతావరణంలో విజయవంతంగా జరిగింది. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వివిధ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు హాజరయ్యారు.సమావేశంలో అజెండాలో పొందుపరిచిన అన్ని అంశాలపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. కార్పొరేటర్లు తమ తమ డివిజన్లలో నెలకొన్న ప్రజా సమస్యలు, పెండింగ్ అభివృద్ధి పనులు, మౌలిక వసతుల అవసరాలను మేయర్, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం అజెండాలోని అన్ని అంశాలకు సభ ఆమోదం తెలిపింది. **అభివృద్ధే ప్రధాన అజెండా..**కరీంనగర్ నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన పౌర సేవలు అందించడమే లక్ష్యంగా సమావేశంలో చర్చలు జరిగాయి. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, ప్రజారోగ్యం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సభ్యులు చర్చించారు.ప్రజల నుంచి వస్తున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటికి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపాలని మేయర్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత, సమయపాలనకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. **పార్టీలకు అతీతంగా నగర అభివృద్ధి** నగర అభివృద్ధే అందరి ఉమ్మడి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది. ప్రతి డివిజన్‌కు సమాన ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. **బండి సంజయ్ కుమార్ మార్గదర్శకత్వంతో మరింత అభివృద్ధి** కరీంనగర్ నగర అభివృద్ధికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అందిస్తున్న మార్గదర్శకత్వం, సహకారం ఎంతో కీలకమని మేయర్ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందుబాటులో ఉన్న వివిధ పథకాలు, నిధులను సమర్థవంతంగా వినియోగించుకొని నగరానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రధాన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ఇతర మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు. "ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రథమ కర్తవ్యం" మేయర్ కొలగాని శ్రీనివాస్ ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ,"కరీంనగర్ నగర ప్రజలు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం మన బాధ్యత. ప్రతి డివిజన్‌ను సమాన దృష్టితో అభివృద్ధి చేయడమే మా లక్ష్యం. కార్పొరేటర్లు ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సభ దృష్టికి తీసుకువస్తే వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. రాజకీయాలకు అతీతంగా నగర అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మార్గదర్శకత్వం, సహకారంతో కరీంనగర్‌కు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి కృషి చేస్తాం" అని అన్నారు. **ప్రశాంతంగా ముగిసిన సమావేశం** ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై నిర్మాణాత్మకంగా చర్చించి, అజెండాలోని అన్ని అంశాలకు సభ ఆమోదం తెలపడంతో సర్వసభ్య సమావేశం విజయవంతంగా ముగిసింది. కరీంనగర్‌ను పరిశుభ్రమైన, సుందరమైన, ఆధునిక మౌలిక వసతులతో కూడిన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ ముందుకు సాగుతుందని మేయర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అడిషనల్ కమిషనర్లు, వివిధ విభాగాల మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చర్యలను సహించం

**• గౌస్-ఎ-పాక్ చిల్లా ధ్వంసానికి యత్నం.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి: కార్పొరేటర్ ఇష్తియాక్ అహ్మద్ జమ్మూ**





**కరీంనగర్, ఆగస్టు 29 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కోర్టు ఎదుట ఉన్న గౌస్-ఎ-పాక్ చిల్లాను శుక్రవారం అర్ధరాత్రి సుమారు ఒంటి గంట సమయంలో కొంతమంది ధ్వంసం చేసేందుకు ప్రయత్నించిన ఘటన కలకలం రేపింది. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూ 34వ డివిజన్ కార్పొరేటర్ ఇష్తియాక్ అహ్మద్ జమ్మూ ఆందోళన వ్యక్తం చేశారు.ఘటన విషయం తెలిసిన వెంటనే కార్పొరేటర్ ఇష్తియాక్ అహ్మద్ జమ్మూ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం పోలీసు శాఖ అధికారులను కలిసి ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులైన వ్యక్తులను గుర్తించి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్ నగరం శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర ప్రేమకు ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. నగరంలోని ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించేలా ఎవరు వ్యవహరించినా సహించేది లేదని స్పష్టం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని, బాధ్యులపై చట్టప్రకారం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే కరీంనగర్ ప్రజలు సంయమనం పాటించాలని, ఎలాంటి పుకార్లను నమ్మవద్దని, అవాంఛనీయ ఘటనలకు దూరంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మోసిన్, అతీనా, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, మాజీ కార్పొరేటర్లు షర్ఫు, అజర్ దబీర్, మాజీ వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఎ. మోసిన్, మిలాద్ కమిటీ హాజీ తదితరులు, పలువురు యువకులు పాల్గొన్నారు.కరీంనగర్ శాంతి, సౌభ్రాతృత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు పిలుపునిచ్చారు.

# పోలీస్ నియామకాలకు ఉచిత కోచింగ్

**-ఎస్ఐ అభ్యర్థులకు పూర్తిగా ఉచితం**

**కానిస్టేబుల్ అభ్యర్థులకు నామమాత్రపు ఫీజు..**



**కరీంనగర్, ఆగస్టు 29 (పీసీడబ్ల్యూ న్యూస్):**యువతను శక్తివంతం చేయడంతో పాటు పోలీస్ శాఖలో మైనారిటీల ప్రాతినిధ్యాన్ని పెంచే లక్ష్యంతో జామాత్-ఎ-ఇస్లామీ హింద్ ) కరీంనగర్ సిటీ ఆధ్వర్యంలో, అకాడమీ ఆఫ్ సక్సెస్ అండ్ అచీవ్‌మెంట్ సహకారంతో పోలీస్ నియామకాలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రకటించారు. సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ), పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు సిద్ధమయ్యే మైనారిటీ అభ్యర్థులకు ఈ శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.పోలీస్ శాఖలో ముస్లిం సమాజానికి తగిన ప్రాతినిధ్యం లేకపోవడంపై జరిగిన ఉన్నతస్థాయి వ్యూహాత్మక సమావేశంలో ఈ కార్యక్రమానికి తుదిరూపు ఇచ్చినట్లు పేర్కొన్నారు. జనాభాలో సుమారు 14 శాతం ఉన్నప్పటికీ పోలీస్ శాఖలో ముస్లింల ప్రాతినిధ్యం 4 శాతం కంటే తక్కువగా ఉందని సమావేశంలో ప్రస్తావించారు. యువతకు సరైన మార్గదర్శకత్వం, శిక్షణ అందించి ప్రభుత్వ ఉద్యోగాల వైపు ప్రోత్సహించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. **ఎస్ఐ అభ్యర్థులకు ఉచిత శిక్షణ** సబ్-ఇన్‌స్పెక్టర్ పోస్టులకు పోటీ పడే అభ్యర్థులకు పూర్తిగా ఉచితంగా కోచింగ్ అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు సిద్ధమయ్యే అభ్యర్థులకు అందుబాటులో ఉండే విధంగా నామమాత్రపు ఫీజుతో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. **రెసిడెన్షియల్ కోచింగ్ సౌకర్యం** అభ్యర్థులు ప్రశాంతమైన వాతావరణంలో చదువుపై పూర్తి దృష్టి సారించేలా రెసిడెన్షియల్ కోచింగ్ సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణతో పాటు అభ్యర్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి JIH కరీంనగర్ సిటీ అధ్యక్షుడు జనాబ్ సోహైబ్ అహ్మద్ ఖాన్, కన్వీనర్ జనాబ్ అజీజ్ మొహమ్మద్‌తో పాటు యూనిట్ అధ్యక్షులు జనాబ్ ఖైరుద్దీన్, జనాబ్ సుభాన్ పాషా, జనాబ్ ముజమ్మిల్ ఇర్ఫాన్, జనాబ్ రఫీక్ అహ్మద్ తదితరులు పాల్గొని కార్యక్రమానికి మార్గదర్శకత్వం వహించారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, పోటీ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధం చేయడమే కాకుండా బాధ్యతాయుతమైన, నైతిక విలువలు కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడం తమ లక్ష్యమని JIH ప్రతినిధులు తెలిపారు. మరిన్ని వివరాలకు:కార్యాలయం, జామాత్-ఎ-ఇస్లామీ హింద్, ముకరంపూర, కరీంనగర్ నందు సంప్రదించాలని అన్నారు.

# 59వ డివిజన్ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి..

**- వీధి కుక్కలు, కోతుల బెడద నుంచి తాగునీరు, డ్రైనేజీ వరకు అధికారుల దృష్టికి సమస్యలు ఏఐఎంఐఎం కార్పొరేటర్ మహ్మద్ మజీద్ హుస్సేన్**









**కరీంనగర్, ఆగస్టు 29 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** 59వ డివిజన్ ముకర్రంపుర ప్రజలు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటిని తక్షణమే పరిష్కరించాలని ఏఐఎంఐఎం కార్పొరేటర్ మహ్మద్ మజీద్ హుస్సేన్ కోరారు.డివిజన్‌లో వీధి కుక్కలు దూకుడుగా ప్రవర్తిస్తూ పలువురిని కరిచిన ఘటనలు జరుగుతున్నాయని, ప్రజల భద్రత దృష్ట్యా వీధి కుక్కల బెడదను అరికట్టేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఎం.ఎం. టవర్స్ వెనుక పెద్ద సంఖ్యలో కోతులు సంచరిస్తూ నివాసితులను భయాందోళనలకు గురిచేస్తున్నందున, వాటిని సురక్షితంగా పట్టుకుని వేరే ప్రాంతానికి తరలించాలని విజ్ఞప్తి చేశారు.గత ఏడు నెలలుగా డివిజన్‌లో వీధి దీపాల కొరత, విద్యుత్ సామగ్రి అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అవసరమైన సామగ్రిని సమకూర్చి, పనిచేయని వీధి దీపాలను వెంటనే మరమ్మతు చేయాలని కోరారు.అదేవిధంగా డివిజన్‌లోని పలు చెత్త సేకరణ రిక్షాలు పాడైపోయి సక్రమంగా పనిచేయడం లేదని, వాటిని వెంటనే మరమ్మతు చేయడం లేదా అవసరమైన చోట కొత్త రిక్షాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పారిశుధ్యాన్ని మెరుగుపరచేందుకు పారిశుధ్య కార్మికుల సంఖ్యను కూడా పెంచాలని కోరారు.వర్షాకాలంలో డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న వర్షపు నీటి పారుదల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని మహ్మద్ మజీద్ హుస్సేన్ కోరారు. ప్రస్తుతం వర్షపాతం తక్కువగా ఉండటంతో సమస్య తీవ్రత కొంత తగ్గినప్పటికీ, ప్రతి వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో, వచ్చే వర్షాకాలానికి ముందే డ్రైనేజీ, వర్షపు నీటి పారుదల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.డివిజన్‌లోని కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో పాటు, కొన్నిసార్లు దుర్వాసనతో కూడిన నాణ్యతలేని నీరు వస్తోందని తెలిపారు. నీటి సరఫరా వ్యవస్థను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి, ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఎస్.ఐ.ఆర్ ఫారాల విషయంలోనూ ప్రజలకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అవసరమైన వివరాలు, పత్రాలతో సక్రమంగా నింపి సమర్పించిన అర్హులైన ఎస్.ఐ.ఆర్ ఫారాలను అనవసర కారణాలతో తిరస్కరించకుండా, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు.అలాగే ప్రజల సౌకర్యం, భద్రత కోసం డివిజన్‌లో అవసరమైన రోడ్లు, డ్రైనేజీ పనులు, స్లాబ్ కల్వర్టులను త్వరితగతిన మంజూరు చేసి నిర్మించాలని అధికారులను కోరారు.59వ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలన్నింటిపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి, అవసరమైన చర్యలు చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు మరియు భద్రత కల్పించాలని ఏఐఎంఐఎం కార్పొరేటర్ మహ్మద్ మజీద్ హుస్సేన్ కోరారు.

# మిడియేషన్(మధ్యవర్తిత్వం) పాలసీ రాజ్యాంగ విరుద్ధం: న్యాయవాది జేఏసీ కన్వీనర్ నర్సింగరావు

**గ్రామ స్థాయిలో న్యాయసేవలు అందుబాటులోకి తీసుకురావాలని కేంద్రానికి విజ్ఞప్తి**

**న్యాయవ్యవస్థ స్వయం ప్రతిపత్తి పరిరక్షణకు చర్యలు అవసరమని అభిప్రాయం**




**హనుమకొండ ప్రతినిధి,ఆగస్టు 29 (పీసీడబ్ల్యూ న్యూస్):** దేశంలో న్యాయస్థానాల్లో పేరుకుపోతున్న పెండింగ్ కేసులను తగ్గించి, సామాన్య ప్రజలకు సత్వర న్యాయం అందించాలంటే గ్రామ న్యాయాలయాల ఏర్పాటును ఆలస్యం చేయకుండా అమలు చేయాలని సీనియర్ న్యాయవాది, ఉమ్మడి వరంగల్ జిల్లా జేఏసీ కన్వీనర్ రామగొని నర్సింగరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో న్యాయవాది నర్సింగరావు మాట్లాడుతూ.. రాజ్యాంగం నిర్దేశించిన ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టసభలు, కార్యనిర్వాహక శాఖ, న్యాయశాఖ, పత్రికా రంగం (మీడియా) స్వతంత్రంగా తమ తమ బాధ్యతలను నిర్వహించేలా రాజ్యాంగం స్పష్టమైన మార్గదర్శకాలను కల్పించిందన్నారు. ఈ వ్యవస్థల స్వయం ప్రతిపత్తి ప్రజాస్వామ్య బలోపేతానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు.ప్రస్తుతం వాణిజ్య, కుటుంబ తదితర వివాదాల పరిష్కారానికి కోర్టు వెలుపల మధ్యవర్తిత్వ (మిడియేషన్) విధానానికి ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో, న్యాయవ్యవస్థ పాత్రను బలోపేతం చేసే అంశాలపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. వివాదాల పరిష్కారంలో న్యాయస్థానాలపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని మరింత పెంపొందించే విధానాలే దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తాయని పేర్కొన్నారు.గ్రామ న్యాయాలయాల ఏర్పాటు విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గతంలో ప్రకటించినప్పటికీ, అమలు ఇంకా జరగకపోవడం వల్ల గ్రామీణ ప్రజలు న్యాయం కోసం జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి కొనసాగుతోందని ఆయన అన్నారు. దీనివల్ల సమయం, ధనం వృథా కావడంతో పాటు సామాన్య ప్రజలపై అదనపు భారం పడుతోందని వివరించారు. న్యాయశాఖ లో జడ్జిలను, పీపీలను, జిపి లను, సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికన నియమించి గ్రామ న్యాయాలయాలను ఏర్పాటు చేస్తే చిన్న చిన్న వివాదాలు స్థానికంగానే త్వరితగతిన పరిష్కారమవుతాయని, ఉన్నత న్యాయస్థానాలపై కేసుల భారం కూడా తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.మధ్యవర్తిత్వ విధానానికి సంబంధించిన ప్రస్తుత చట్టపరమైన విధానాలను కేంద్ర ప్రభుత్వం పునఃసమీక్షించి, న్యాయస్థానాల స్వయం ప్రతిపత్తి మరింత బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గతంలో ప్రకటించిన గ్రామ న్యాయాలయాల ఏర్పాటును ప్రాధాన్య ప్రాతిపదికన అమలు చేసి, గ్రామీణ ప్రజలకు సులభ, వేగవంతమైన న్యాయసేవలు అందుబాటులోకి తీసుకురావాలని న్యాయవాది నర్సింగరావు కోరారు.

# బ్యాంకర్లు నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.

**కర్నూలు ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్) –** బ్యాంకర్లు నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని,గృహనిర్మాణం,విద్యా రుణాలు, ఎంఎస్ఎంఈ,వ్యవసాయ మౌలిక వసతులు,వ్యవసాయ అనుబంధ రంగాల్లో రుణాల లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి బ్యాంకు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బ్యాంకర్లకు సంబంధించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా రుణాల విషయంలో బ్యాంకులు మరింత చొరవ చూపాలన్నారు.అర్హులైన విద్యార్థులకు సకాలంలో రుణాలు అందించాలని కలెక్టర్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. హౌసింగ్ రంగంలో సాధన కేవలం 12.45 శాతం మాత్రమే ఉండడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పెండింగ్‌లో ఉన్న రుణ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి లక్ష్యాలను మెరుగుపరచాలన్నారు. వ్యవసాయ మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన రంగంలో కూడా రుణాల పురోగతి ఆశించిన స్థాయిలో లేదని కలెక్టర్ పేర్కొంటూ, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రుణాల మంజూరును వేగవంతం చేయాలన్నారు.వ్యవసాయ అనుబంధ రంగాల్లో లోన్లకు సంబంధించి అధిక లక్ష్యాలు ఉన్నప్పటికీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 49 శాతం లక్ష్యాలను సాధించారని, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ బ్యాంకులు లక్ష్య సాధనలో మరింత చొరవ చూపి



ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలతో వచ్చే త్రైమాసికంలో మెరుగైన పురోగతి సాధించాలన్నారు.జిల్లా ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనలో ఎంఎస్ఎంఈ రంగం కీలక పాత్ర పోషిస్తుందని, అందువల్ల జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) రుణాల పంపిణీలో బ్యాంకులు మరింత చురుకుగా వ్యవహరించి నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఎంఎస్ఎంఈ రుణాల లక్ష్య సాధనలో మెరుగైన పనితీరు కనబరుస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇతర బ్యాంకులు కూడా ఎస్‌బీఐ అనుసరిస్తున్న విధానాలు, కార్యాచరణ ప్రణాళికలను అధ్యయనం చేసి లక్ష్య సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎంఎస్ఎంఈ రుణాల లక్ష్య సాధనలో కేవలం 11 శాతం ప్రగతిలో ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సెప్టెంబర్ చివరి నాటికి కనీసం 50 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. రైతులు గత కొంతకాలంగా సాగునీటి సమస్యల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి పశుపోషణ మంచి ప్రత్యామ్నాయ జీవనోపాధిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ నేపథ్యంలో అర్హులైన రైతులు, లబ్ధిదారులకు పశు పోషణ యూనిట్ల కోసం ఎక్కువ సంఖ్యలో రుణాలు మంజూరు చేసి రైతులకు అండగా నిలవాలన్నారు.. పశుసంవర్ధక యూనిట్లకు బీమా ఎంతో ముఖ్యమని, ప్రతి యూనిట్‌కు బీమా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ రవీంద్రబాబు, కర్నూలు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి.మోహన్, నాబార్డ్ డిడియం ఎం.సుబ్బారెడ్డి, కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్, కెనరా బ్యాంక్ ఆర్సెటి డైరెక్టర్ పుష్ప కుమార్, కేడిసిసి బ్యాంక్ సీఈఓ రామాంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, కర్నూలు అదనపు మున్సిపల్ కమిషనర్ కృష్ణ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని సబిహ పర్వీన్, పరిశ్రమల శాఖ అధికారి సంజీవ రాజు , డిఆర్డిఏ పిడి శ్రీధర్, మెప్మా పిడి శ్రీనివాసులు, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుడి సతీమణి దుర్గావాణి మృతి

**• మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తీవ్ర సంతాపం**



**కల్లూరు, ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మండలం పుల్లయ్యబంజర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పెద్దబోయిన నారాయణరావు సతీమణి పెద్దబోయిన దుర్గావాణి (40) అనారోగ్యంతో మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చరవాణి ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. దుర్గావాణి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.దుర్గావాణి మృతి పట్ల కల్లూరు మండలానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అంత్యక్రియలు ఆదివారం ఉదయం పుల్లయ్యబంజర గ్రామంలోని వారి స్వగృహం వద్ద నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# బీఆర్ఎస్ కౌన్సిలర్ల వార్డులపై వివక్షకు తెరదించాలి

**గెలిచిన ప్రజాప్రతినిధులను కాదని ఓడిన వారి సూచనలతో పనులా...?**

**రూ.15 కోట్ల అభివృద్ధి నిధుల వినియోగంపై స్పష్టత ఇవ్వాలి**

**అన్ని వార్డులకు సమాన న్యాయం చేయాలని కమిషనర్‌కు బీఆర్ఎస్ కౌన్సిలర్ల డిమాండ్**



**కల్లూరు, ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజల ఓట్లతో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన బీఆర్ఎస్ కౌన్సిలర్లను పక్కనపెట్టి, వారి వార్డుల్లో అభివృద్ధి పనులను ఇతరుల సూచనల మేరకు చేపట్టడంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఏడుగురు కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ వివక్షకు పాల్పడకుండా, అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యం కల్పించి అభివృద్ధి పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సుమారు రూ.15 కోట్ల నిధులు మంజూరయ్యాయని, పాలకవర్గం ఏర్పడిన అనంతరం ఈ నిధుల వివరాలపై ప్రశ్నించగా అప్పటికే టెండర్లు పూర్తయ్యాయని మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌లు తెలిపారని బీఆర్ఎస్ కౌన్సిలర్లు పేర్కొన్నారు. ఈ నిధుల్లో ప్రతి వార్డుకు సుమారు రూ.40 లక్షల చొప్పున సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు కేటాయించామని, మిగిలిన నిధులను సెంట్రల్ లైటింగ్, డివైడర్ తదితర అభివృద్ధి పనులకు వినియోగించనున్నట్లు తెలిపారని అన్నారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు సూచించిన ప్రాంతాల్లోనే అభివృద్ధి పనులు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించగా, అందరూ అంగీకరించారని పేర్కొన్నారు.అయితే ప్రస్తుతం ఆ నిర్ణయానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. ముఖ్యంగా బీఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డుల్లో ప్రజలతో ఎన్నికైన కౌన్సిలర్లను సంప్రదించకుండా, కనీస సమాచారం ఇవ్వకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్నుకున్న కౌన్సిలర్ల మాటకు విలువ లేదా? ఓడిపోయిన వ్యక్తులు సూచించిన చోట అభివృద్ధి పనులు చేపట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించిన వ్యక్తుల సూచనలకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రజలతో గెలిచిన కౌన్సిలర్లను పక్కన పెట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. తాము సూచించిన ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించకుండా పక్కన పెట్టడం ద్వారా తమ వార్డుల ప్రజలకు అన్యాయం జరుగుతోందని బీఆర్ఎస్ కౌన్సిలర్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన కౌన్సిలర్ల వార్డుల్లో వారి సూచనలకు అనుగుణంగా పనులు జరుగుతుండగా, బీఆర్ఎస్ కౌన్సిలర్ల వార్డుల్లో మాత్రం భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.కొన్ని చోట్ల జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలపై కూడా అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. సంబంధిత ఏఈ పూర్తి స్థాయిలో పర్యవేక్షణ నిర్వహించి, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై మున్సిపల్ చైర్మన్, ఏఈ, కాంట్రాక్టర్‌లను ప్రశ్నించినప్పటికీ ఎవరికి వారు బాధ్యత నుంచి తప్పించుకుంటూ స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదని బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించారు.ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి అభివృద్ధి పనులపై సమగ్ర విచారణ చేపట్టాలని వారు కోరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అనే రాజకీయ భేదం లేకుండా మొత్తం 20 వార్డుల్లో సమానంగా అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రతి కౌన్సిలర్‌కు సమాన గౌరవం, వారి వార్డులకు సమాన అభివృద్ధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత మున్సిపల్ యంత్రాంగంపై ఉందని బీఆర్ఎస్ కౌన్సిలర్లు స్పష్టం చేశారు. తమను పక్కనపెట్టి అభివృద్ధి పనులు చేపట్టే విధానాన్ని వెంటనే నిలిపివేసి, కౌన్సిలర్ల సూచనలకు అనుగుణంగా పనులు చేపట్టేలా మునిసిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి తగిన ఆదేశాలు జారీ చేయాలని వినతి పత్రంలో కోరారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు లక్కినేని రఘు, పెదకంటి రామకృష్ణ, మహమ్మద్ ఇస్మాయిల్, నాయకులు దార్ల నరసింహారావు, సయ్యద్ ఇంతియాజ్ లు పాల్గొన్నారు.



# గండి వీరాంజనేయ స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తజనం

**మూడో శ్రావణ శనివారం 6 వేల మందికి అన్నప్రసాదం**

**ప్రత్యేక పూజలు, పటిష్ట ఏర్పాట్లు**

**చక్రాయపేట/పులివెందుల ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్)** పవిత్ర శ్రావణమాసం సందర్భంగా గండి శ్రీ వీరాంజనేయ స్వామి క్షేత్రం భక్తజన సందోహంతో కిటకిటలాడింది. శ్రావణమాసంలోని మూడో శనివారం స్వామివారిని దర్శించుకుంటే శుభం కలుగుతుందనే దృఢమైన విశ్వాసంతో కడప జిల్లాతో పాటు అన్నమయ్య జిల్లాతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో గండి క్షేత్రానికి తరలివచ్చారు.మూడో శ్రావణ శనివారం సందర్భంగా తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తుల కోసం ఉదయం 4.30 గంటల నుంచే స్వామివారి దర్శన సౌకర్యాన్ని కల్పించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఆధ్వర్యం లో క్యూ లైన్ల వద్ద తాగునీటి సౌకర్యం, ఉచిత అన్నప్ర సాదం వంటి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సుమారు 6,000 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించింది.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి భక్తులకు అవసరమైన వైద్య సేవలను అందించారు. అలాగేగండి వీరాంజనేయ స్వామివారిని దర్శించుకునేందుకు మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి








రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవీంద్రారెడ్డి), ఆయన సోదరులు జోగిరెడ్డి, భారత్ రెడ్డి తదితరులు విచ్చేశా రు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అదేవిధంగాశాశ్వత నిత్యాన్నదాన పథకా నికి పలువురు భక్తులు విరాళాలు అందించారు.పెద్ది వీడు, రాయచోటికి చెందిన నారాయణజయమ్మ దంపతులు రూ.50,000 స్కానర్ ద్వారా విరాళంగా అందించారు.అన్నమయ్య జిల్లాకు చెందిన రామపాటి శ్రీనివాసులుజ్యోతి దంపతులు రూ.30,000 నగదు రూపంలో అందించారు. యర్రగుంట్లకు చెందిన ప్రసాద్ రెడ్డిమాధవి దంపతులు అన్నదానం పీఓఎస్ ద్వారా రూ.25,000 విరాళం అందించారు.స్వామివారి హుండీ, ప్రసాదాల ఆదాయంమూడో శ్రావణ శనివారం సందర్భంగా స్వామివారి దేవస్థానానికి వివిధ మార్గాల ద్వారా గణనీయమైన ఆదాయం సమకూరింది.అర్జిత సేవ టికెట్ల ద్వారా: రూ.3,61, 186లడ్డూ ప్రసాదం ద్వారా: రూ.9,04,500పులిహోర ప్రసాదం ద్వారా: రూ.73,000ప్రత్యేక దర్శనం ద్వారా: రూ.2,48,520 తాత్కాలిక హుండీల ద్వారా: రూ.6,86,311తాత్కాలిక షాపుల ద్వారా: రూ.21,490శ్రావణమాసం మూడో శనివారం సందర్భంగా గండి క్షేత్రానికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక సందడితో కళకళలాడాయి.

స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దేవస్థా నం, పోలీసు, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఆశా కార్యకర్తపై గ్రామస్తుల ఫిర్యాదు

**• పనితీరు మెరుగుపరుచుకునేందుకు నెల రోజుల గడువు: డీఎంహెచ్ఓ యుగంధర్**

**పులివెందుల ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్) –** పులివెందుల నియోజక వర్గ పరిధిలోని వేంపల్లి మండలం అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త పనితీరుపై గ్రామస్తులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) యుగంధర్‌కు ఫిర్యాదు చేశారు. పులివెందుల మండలం కొత్తపల్లిలో డీఎంహెచ్ఓను కలిసి గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు.గతంలో ఆశా కార్యకర్త పనితీరుపై నిర్వహించిన విచారణ నివేదికను పక్కనపెట్టి అధికారులు ఆమెను కాపాడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. అలాగే గ్రామ ఆరోగ్య, పారిశుద్ధ్య, పోషణ కమిటీ సమావేశంలో ఆమె పనితీరుపై చేసిన



తీర్మానాన్ని కూడా అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు.ఆశా కార్యకర్త కుటుంబ సభ్యులు తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని డీఎంహె చ్ఓను కోరారు.ఈ విషయంపై డీఎంహెచ్ఓ యుగంధర్ మీడియాతో మా ట్లాడుతూ ఆశా కార్యకర్త పనితీరుపై ఫిర్యాదులు అందిన విషయం వాస్తవమేనని తెలిపారు. ఆమెకు పనితీరు మెరుగుపరు చు కునేందుకు ఒక నెల రోజుల సమయం ఇచ్చామని, ఆ వ్యవధిలో పనితీరులో మార్పు కనిపించకపోతే నిబంధనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డీఎంహెచ్ఓకు ఫిర్యాదు చేసిన వారిలో అయ్యవారిపల్లెకు చెందిన భూమిరెడ్డి విజయభారతి, రమణారెడ్డి, ప్రసాద్, రామసుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.